# కోటంచ జాతరకు వేళాయే...

నేటి నుంచే
నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

10వ తేదీన ఎదురుకోళ్లు,
స్వామి వారి కళ్యాణం

16వ తేదీ వరకు
కొనసాగనున్న జాతర

జాతరకు అన్ని ఏర్పాట్లు
పూర్తిచేసిన అధికారులు



5 లో

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 9 | మార్చి | 2025 | పేజీలు : 21

# కెనాల్ లోకి దూసుకెళ్లిన కారు



ముగ్గురు మృతి

సంగెం మండలం తీగరాజుపల్లి సమీపంలో
ఎస్సారెస్పీ కెనాల్ లో ప్రమాదవశాత్తు పడిపోయిన కారు

ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు, కూతురు మృతి,
భార్య కృష్ణవేణిని కాపాడిన స్థానికులు

కార్ డ్రైవింగ్ చేస్తుండగా
గుండెపోటు రావడంతోనే ప్రమాదం

2 లో



# కమ్యూనిటీ మీడియేషన్ ప్రజలకు మేలు

మీడియేటర్లకు శిక్షణ
ప్రతి గ్రామంలో
జిల్లాలో అమలు

రాష్ట్ర హైకోర్టు ప్రధాన
న్యాయమూర్తి జస్టిస్
సుజోయ్ పాల్

వరంగల్ లీగల్ మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య): కమ్యూనిటీ మీడియేషన్ ద్వారా ప్రజలకు మేలు కలుగుతుం దని రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో కమ్యూనిటీ మీడియేషన్ అవగాహన కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ కమ్యూనిటీ మధ్యవర్తిత్వ చట్టం ద్వారా వ్యక్తుల మధ్య ,సమూహాల

మిగతా 2లో..

## మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

నగర మేయర్ గుండు సుధారాణి

జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన
అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఉత్సవాలలో
పాల్గొన్న మేయర్, కలెక్టర్

8 లో






2 లో

## కాజీపేట డివిజన్‌ను రైల్వే డివిజన్‌గా అప్ గ్రేడ్ చేయాలి

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసిన మంత్రులు , ఎంపిలు



మహిళా సాధికారత స్వాలంబన కోసం కృషి చేస్తున్న

## ప్రజా ప్రభుత్వం

పాతాళం నుంచి ఆకాశ హద్దుల్లో
మహిళా తమ ప్రతిభ చాటి చెప్పింది

మన జిల్లా మహిళలకు పుట్టినిల్లు లాంటింది

4 లో



# కమ్యూనిటీ మీడియేషన్ ప్రజలకు మేలు









మొదటి పేజీ తరువాయి..

మధ్య ఏర్పడ్డ వైరుధ్యాన్ని ప్రారంభ దశలోనే పరిష్కరించడం ద్వారా డబ్బు, సమయం వృధా కాకుండా, సమాజంలో సామరస్యాన్ని,శాంతి ని కొనసాగించవచ్చన్నారు. చిన్న చిన్న తగదాలకు కోర్టుల చుట్టూ,పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగకుండా కుల పెద్దలను సంప్రదించవలసిన రోజులు రావాలని కోరారు.కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా ఉన్న కుల పెద్దలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని, వారు శిక్షణ పొందిన వారై ఉంటారు కనుక ఇరుపక్షాలకు పరస్పర ఆమోదయోగ్యమైన రీతిలో వివాదాన్ని పరిష్కరించుకోవడానికి వీలు ఉంటుందన్నారు. కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కార్యక్రమం ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో అమలు చేయబడుతుందని, మధ్యవర్తిత్వ కేంద్ర మధ్యవర్తులు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు, పక్షపాత వైఖరి లోను కాకుండా న్యాయబద్ధంగా వివాదాలను పరిష్కరిస్తారని తెలిపారు.కమ్యూనిటీ మధ్యవర్తిత్వ కేంద్రం లో మధ్యవర్తులుగా పనిచేయుటకు వరంగల్ జిల్లా నుండి అన్ని కులాల పెద్దలు,అనుభవజ్ఞులు అధిక సంఖ్యలో శ్రద్ధ చూపి హాజరైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కే లక్ష్మణ్, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయ మూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, సి.హెచ్.రమేష్ బాబు, రాష్ట్ర న్యా య సేవా సంస్థ సభ్య కార్యదర్శి సి.హెచ్. పంచాక్షరి, వరంగల్, హనుమ కొండ, ములుగు, జనగాం, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారద, పి.ప్రావీణ్య, డాక్టర్ టియస్ దివాకర, రిజ్వానా భాష షేక్, అద్వైత్ కుమార్ సింగ్, రాహుల్ శర్మ, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, పోలీస్ సూపరింటెండెంట్ లు సుధీర్ రామనాథ్ కేకన్, కిరణ్ ఖారే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాదుల సంఘం అధ్యక్షులు టి.జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, బార్ కౌన్సిల్ మెంబర్ సిరికొండ సంజీవరావు, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



---



## కెనాల్ లోకి దూసుకెళ్లి కారు

పర్వతగిరి, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: కెనాల్ లోకి కారు దూసుకెల్లడంతో ముగ్గురు మృతి చెందిన సంఘటన శనివారం సంగెం మండలం తీగరాజు పల్లి సమీపంలోని ఎస్సార్ ఎస్పీ కెనాల్ వద్ద చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకు కూతురు మృతిచెందగా భార్య కృష్ణవేణి స్థానికులు కాపాడినారు కారు డ్రైవింగ్ చేస్తుండగా గుండెపోటు రావాడడం ప్రమాదం చోటుచేసుకుంది. పర్వతగిరి సర్కిల్ సిఐ రాజగోపాల్ వివరాల ప్రకారం మహబూబబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మెచరాజుపల్లికి చెందిన ప్రవీణ్ ,భార్య,ఇద్దరు పిల్లలు (కూతురు,కుమారుడు)తో కలిసి వరంగల్ నుండి స్వగ్రామం వెళ్తుండగా శనివారం మధ్యాహ్నం విషాదకర మైన ఘటన చోటు చేసుకుందన్నారు. ప్రవీణ్ తన భార్య కృష్ణవేణి కుమార్తె చైత్ర సాయి కుమారుడు ఆర్య వర్ధన్ సాయి గుర్తించినట్లు తెలిపినారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ప్రవీణ్ కు చాతి నొప్పి ఎక్కువ కావడం వల్ల కారు అదుపుతప్పి కెనాల్ లోకి దూసుకెళ్లినట్లు తెలిపారు ఈ క్రమంలో ప్రవీణ్ మరియు కుమార్తె కెనాల్ లోనే కొట్టుకొని పోయి అక్కడికక్కడే మరణించాడు. భార్య కృష్ణవేణిని కుమారుడిని స్థానిక గ్రామస్తులు గమనించి తాడు సహాయంతో పైకి లేపి కాపాడినారు . కుమారుడు చిన్న వయసు ఉండడం వల్ల తాకిడికి మృతదేహంగా వెలికి తీశారని తెలిపారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల ప్రవాహాన్ని తగ్గించి కారు యొక్క ఆచూకీని తెలుసుకుంటున్నట్లు పర్వతగిరి సర్కిల్ సీఐ తెలిపారు.

---

# కాజిపేట డివిజన్‌ను రైల్వే డివిజన్‌గా అప్ గ్రేడ్ చేయాలి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణన్‌ను కలిసిన మంత్రులు , ఎంపిలు

### పెండింగ్ లో ఉన్న రైల్వే పనులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి



హనుమకొండ సూర్య ప్రతినిధి , మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య, కాజీపేట జంక్షన్ కు రైల్వే డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలని , పెండింగ్ లో ఉన్న రైల్వే పనుల పై శనివారం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణన్ ను మంత్రులు కొండా సురేఖ , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో ఉన్న పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు చేయాల్సిన కార్యక్రమాల పై కేంద్ర రైల్వే మంత్రి తో చర్చించగా ఆయన సానకులంగా స్పందించారు. ఈ సందర్భంగా కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా అప్ గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందచేసి విజ్ఞప్తి చేశారు. నష్కల్ నుండి చింతలపల్లి నూతన బైపాస్ లైన్ కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఓ ఆర్ ఆర్ చుట్టూ నూతన బైపాస్ అలైన్ మెంట్ మార్చాలని కేంద్ర మంత్రిని కోరారు. డోర్నకల్ భద్రాచలం రైల్వే లైన్ ఉంది కానీ బ్రిడ్జి పూర్తి కాలేదు ఆయన దృష్టికి తీసుక వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది కానీ తప్ప ఏం చేయాలేదని అన్నారు. ఇండస్ట్రీస్ రాలేదు రావాల్సినటువంటి ఎయిర్ పోర్ట్ ఎప్పుడో రావాల్సి ఉన్న రాలేదన్నారు. మా అందరి కృషి తో రైల్వే లైన్ విస్తరణ ఏర్పాట్లు సాధించుకుందామని తెలిపారు. అన్నింటిని అభివృద్ధి చేసుకునే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో మేమంతా పని చేస్తున్నామని చెప్పారు. బిజేపిలో గెలిచిన మంత్రులు , ఎమ్మెల్యేలు ఏమి పట్టనట్టుగా ఉండడం బాధాకరమన్నారు. వరంగల్ అతి పెద్ద రెండో రాజధానిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయాలనుకుంటున్నారని వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ కళా సాకారం అవుతున్న వేళ దానికి అనుగుణంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. అందుకు స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వరంగల్ ఓఆర్ఆర్ చుట్టూ రైల్వే సదుపాయాన్ని ఇవ్వడంతో పాటు చింతనపల్లిలో ఉన్న కాకతీయ టైక్స్ టైల్స్ పార్క్ కు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



## జిటిఏ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

వరంగల్ మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య): ఛిఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాల హనుమ కొండ లో జిటిఏ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో,పశ్చిమ నియోజ కవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుజ్జా వెంకటేశం,వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిశెట్టి పరమేశ్వర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి,బి. శ్రీనివాసరావు,దుబ్బాక రాములు,ఆకోజు కిరణ్ ,భరత అశోక్, దొంతి రఘు, అనంతుల శ్రీధర్,తుమ్మ శ్రీనివాస్,రాజేందర్ తదితరరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు బీద మహిళలకు సన్మానం



ఏటూరునాగారం. మార్చి 8 మేజర్ న్యూస్ సూర్య: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏటూరునాగారం మండల కేంద్రంలో శనివారం రోజున న్యాయవాది వైద్యుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానికులు సహకారంతో ఏటూరు నాగారం గ్రామంలోని బానారి వాడకు చెందిన జొనగారి మహాలక్ష్మి ని శాలువాతో సన్మానించి, 25 కేజీల బియ్యం, పప్పు, నూనె సరుకులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో వైద్యుల వెంకటేశ్వర్లు, కందకట్లవేణు, బిక్షపతి, మంతెన రాజేష్ ,బాలకృష్ణ, రాజన్న పాల్గొన్నారు.

## కాటారం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కాటారం, మార్చి 08, మేజర్ సూర్య న్యూస్ : కాటారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం ఎంపీఓ వీరస్వామి మాట్లాడుతూ మహిళలందరూ సమానత్వం కోసం పోరాడా లని, అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాలని , ప్రతీ మహిళ పిల్లల పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించి మెరుగైన సమాజం కోసం కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం గ్రామంలో పనిచేస్తున్న మహిళలను సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షఫిర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళాదినోత్సవ వేడుకలు



జఫర్ గడ్, మార్చి 8 మేజర్ న్యూస్ సూర్య; మండలం లోని తిడుగు గ్రామంలో అలాగే మండల కేంద్రంలోని ఆ ర్యవైశ్య భవనంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత ప్రజలు సీఏ గోపు లత, వివో బొల్లం సంధ్య అధ్యక్షతన మహిళా దినో త్సవ వేడుకలు నిర్వహించారు అలాగే మండల ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరిగింది. వేరువేరుగా జరిన ఈ కార్యక్రమంలో పిడుగు గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, మహిళా సంఘం అధ్యక్షురాలు అంచూరి కమల మాట్లాడుచూ మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించాలని, పురుషుల కంటే మహిళలే అన్ని రంగాలలో రాణిస్తున్నారని వివరించారు. గత తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయి ఆత్మస్థైర్యంతో ఉన్న సునీతా విలియంను ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం మహిళలకు శాలువాలతో సన్మానించి, మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో జెట్టి రవికుమార్, మాదారపు విజయ్, కొప్పుల లింగయ్య, గోపు ప్రభాకర్ పాల్గొన్నారు.

### దాంశెట్టి శ్రావ్యకు సన్మానం

ఇటీవల కర్ణాటకలోని శృంగేరీలో జరిగిన701 భగవద్గీత శ్లోకాలపై జరిగిన పోటీలలో పాల్గొని 21వేల రూపాయల నగదు బహుమతి పొందిన జఫర్ గడ్ వాస్తవ్యురాలు దాంశెట్టి శ్రావ్యను మహిళా సంఘాలు, అవోపా మండల శాఖ మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానిం చారు.ఈ కార్యక్రమాలలో మహిళా సంఘం ప్రతినిధులు శ్రావ్య, దొడ్డ ఉమ, ధనమ్మ,సమత, అంబిక,స్వాతి,అనూష, భాగ్య, స్రవంతి ,గీత, మాధవి, శ్రీదేవి, ప్రావీణ్య,మాధవి, విశాలి,స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## మహిళా పోలీసులకు సత్కారం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



ఏటూరునాగారం. మార్చి 8మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం రోజున బి.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏటూరు నాగారం స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నటు వంటి కానిస్టేబుల్ నాగలక్ష్మి మరియు కృష్ణవేణి ల కు ఏటూరు నాగారం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వారికి శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ములుగు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖజా పాషా మాట్లాడుతూ మహి ళలు నవభారత నిర్మాణంలో ముందుండాలని ఆకాశంలో సగమై పురుషులతో సమానంగా ప్రభుత్వ ఉద్యోగులలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లలో మరియు ఈవెంట్స్ లలో రాణించి ఉద్యోగాలు సాధించి పురుషులతోపాటు 24 గంటలు అన్ని రంగాలలో సమానంగా విధులు నిర్వహిస్తున్నటువంటి మహిళ సోదరి మనులు అభినందనీయులని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,కుమ్మరి చంద్రబాబు గండేపల్లి నర్సయ్య, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ పండగ అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నాటసారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ శాఖ



నర్సంపేట, మార్చి 8, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోనీ నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్డులో శనివారం రోజున ఎక్సైజ్ అధికారులు వాహన తనిఖీలను చేపట్టగా నర్సంపేట మండలం బుచ్చి నాయక్ తండ గ్రామానికి చెందిన అజ్మీర చందు. తండ్రి. రామోజీ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాటు సారాను రవాణా చేస్తున్నట్లు గుర్తించి అతని వద్ద నుండి ఆరు లీటర్ల నాటసారాను మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు తెలియజేశారు ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి.ఈ తనిఖీలలో సీఐ నరేష్ రెడ్డి తో పాటు సిబ్బంది లింగేశ్వర్, సురేందర్, నాగరాజు, రంజిత్, దిలీప్,హైమద్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

### ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు రొట్టెలు పంపిణీ

వెంకటాపురం నూగూరు మార్చి 8 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల





కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మడుగురీ ధనలక్ష్మి తవ్వ పద్మ ఎల్లంకి స్వప్న ఎల్లంకి కృష్ణవేణి ఎల్లంకి లక్ష్మి నల్ల రూప మడగూరి ధనలక్ష్మి మిట్టపల్లి రేఖ ఇమ్మడి రాధిక ఇమ్మడి కృష్ణవేణి, మడూరి సుమతి కలకోట రమాదేవి వేల్పూరి సరిత ఏళ్లంకి లిఖిత తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత స్వాలంబన కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వం

హనుమకొండ సూర్య ప్రతినిధి ,మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజ కవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమ కొండ జిల్లా మహిళలు, పిల్లలు,వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయా మహిళా దినోత్సవం -2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి నాయిని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు.మహా లక్ష్మి పథకం ద్వారా మహిళకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి ప్రతియేటా 1200 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు రవాణా శాఖకి మంజూరు చేస్తోందని తెలిపారు. మహిళ సాధికారత స్వాలంబనా ,స్వయంప్రతి ఉపాధి కోసం వడ్డీలేని రుణాలు, మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాల ద్వారా వ్యాపార కార్యకలాపాలను నిర్వహి స్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఉచిత సబ్సిడీ గ్యాస్ పథకానికి 6,300 కోట్ల బడ్జెట్ను కేటాయించిందని,అర్హత కలిగిన నివాసితులకు సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అందించడం, వారి ఖర్చులను తగ్గించడం మరియు వారి మొత్తం జీవన నాణ్యతను పెంచడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు




సాగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకానికి గణనీయమైన బడ్జెట్ను కేటాయించిందని మొదటి దశకు బడ్జెట్ లో 3 వేల కోట్లుగా నిర్ణయించబడిందని అయితే, ఈ పథకానికి మొత్తం బడ్జెట్ 22,000 కోట్లు, ఇది రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో 4.5 లక్షల ఇళ్లను నిర్మించడానికి ఉపయోగించబడుతుందని పేర్కొన్నారు. ఈ పథకం కింద, అర్హత కలిగిన లబ్ధిదారులు తమ సొంత ఇళ్లను నిర్మించుకోవడానికి ఒక్కొక్కరికి 5 లక్షల ఆర్థిక సహాయం పొందుతారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలలకు కాస్మెటిక్ మరియు మెస్ ఛార్జీలను పెంచామని,ప్రభుత్వం పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు సంక్షేమ హాస్టల్ మెరుగుదలల కోసం 667 కోట్లు నిధులు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.వరంగల్ జిల్లా రాణి రుద్రమా జిల్లా అని మహిళలకు పుట్టినిల్లుగా ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హనుమకొండ,వరంగల్,కాజీపేట లను ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేశామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడారు.వివిధ కళ, సాంస్కృతిక,వ్యాపార,ఉద్యోగ రంగాల్లో ఉత్తములు గా నిలిచిన మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు , శ్రీనివాస్ రావు, రజిత,హైమవతి, అనిత రెడ్డి, కార్పొరేటర్ రావుల కోమల, జయంతి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పరకాల ప్రెస్ క్లబ్ మాజీ కన్వీనర్ దాసరి రమేష్**

**ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు ప్రారంభం**




పరకాల, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని పరకాల డివిజన్ కేంద్రంగా పని చేస్తున్న జర్నలిస్టులందరూ విజయవంతం చేయాలని పరకాల ప్రెస్ క్లబ్ మాజీ కన్వీనర్ దాసరి రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం పరకాల ప్రెస్ క్లబ్ లో సభ్యత్వాల నమోదు కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి రమేష్ మాట్లాడుతూ అనివార్య కారణాలతో చాలా కాలం వాయిదా పడుతు వస్తున్న పరకాల ప్రెస్ క్లబ్ ఎన్నికలను ఈ ఏడాది మార్చి మాసంలోపు పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ కమిటీ సూచించిన నిబంధన ప్రకారం దరఖాస్తు ఫారం కు అక్రిడేషన్ లేదా ఐడి కార్డు , మూడు సంవత్సరాల అనుభవంకు సంబంధిత జిరాక్స్ లను జత చేసి ప్రెస్ క్లబ్ లో రశీదు పొందాలని తెలిపారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## క్షమాగుణము చాలా గొప్పది

**క్షమించమని ఇతరులను కోరడం ద్వారా కేసు పెట్టిన వారు రాజీ పడతారు**

**భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్**

భూపాలపల్లి, మార్చి 08, క్షమాగుణము చాలా గొప్పదని మానవతా విలువలను పెంచు తుందని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జడ్జి జయరాం రెడ్డి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రామచందర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అఖిల , బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ని మ్మల విష్ణు వర్ధన్ రావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహ్మద్ రఫీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ సగటున మనిషి యొక్క జీవిత ప్రమాణ కాలము 75 సంవత్సరాలు అందలో ఐదు సంవత్సరాలు బాల్యంలోనే గడుపుతామని మరో 20 సంవత్సరాలు విద్య కోసం ఇంకో ఐదు సంవత్సరాలు అనారోగ్యం కారణంగా లేదా పంక్షన్ల కారణంగా గడు పుతామని పేర్కొన్నారు. మిగిలిన 45 సంవత్సరాలలో 15 సంవత్సరాలు నిద్రలోనే గడుపుతామని ఇక మిగిలిన 30 సంవత్సాలు కూడా కోర్టు చుట్టూ తిరుగుతూ వృధా చేసుకోకూడదని సూచించారు. కక్షిదారులు వారి యొక్క అహంకారాన్ని వదిలి క్షమించమని ఇతరులను కోరడం ద్వారా కేసు పెట్టిన వారు రాజీ పడతారని తెలిపారు. క్షమా గుణము చాలా గొప్పదని మా నవతా విలువలను పెంచుతుందన్నారు. మహాభారతాన్ని పరిశీలించిన ట్లయితే యుద్ధానికి ముందు శ్రీకృష్ణుడు స్వయంగా బయలుదేరి రాయబా రం జరిపినట్లు యుద్ధాన్ని నివారించి వాళ్ళిద్దరి మధ్యన సందీ కుదరచడానికి ప్రయత్నం చేసినట్లు తెలుస్తుందిరాజులు సైతం యుద్ధాన్ని నివారించడానికి రాజీమార్గాన్ని అవలంబించారు కాబట్టి రాజీ పడడం ఒక రాజరిక మార్గం అంతేతప్ప దాన్ని చులకనగా చూడకూడదువిద్యార్థి దశ నుండే మనము




రాజీ పడడానికి క్షమించడానికి క్షమాపణ కోరడానికి అన్ని విధాలుగా పిల్లలకు శిక్షణ ఇవ్వాలని వాళ్లకు ఇచ్చిన శిక్షణ భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు రేగొండ, భూపాలపల్లి, మొగుళ్లపల్లి, చిట్యాల , టేకుమట్ల, ఘన్ పూర్ , మహాదేవపూర్, కాళేశ్వరం, కాటారం , మహాముత్తారం , కొయ్యూరు, పంతినితో 12 పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రిమినల్, సివిల్ కేసులలో చాలా మంది కక్షిదారులు రాజీ పడి కేసులను పరిష్కరించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు, మహిళా న్యాయవాదులు కవిత, అక్షయ, ప్రియాంక, సుధారాణి, వసంత, సంధ్య , న్యాయవాదులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కోటంచ జాతరకు వేలాయే...



రేగొండ,మార్చి 08,మేజర్ న్యూస్ (సూర్య) : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు వేళయింది. కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారంగా నిలుస్తున్న కోటంచ లక్ష్మి నృసింహుని బ్రహ్మోత్సవాలు నేటి నుండి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామిని భక్తులు నిష్టతో నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని ఇక్కడి భక్తుల విశ్వాసం.ప్రతి ఏటా ఫాల్గుణ శుద్ధ దశమికి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. ఈనెల 9వ తేది (ఆదివారం) నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభమై 16వ తేదీ వరకు కనుల పండువగా జరుగుతాయి. వందల ఏండ్ల చరిత్ర కలిగిన కొడవటంచ క్షేత్రం భక్తుల పాలిట కొంగు బంగారంగా మన్ననలు పొందుతోంది. ఆలయంలో సేద తీరితే మానసిక వ్యాధులను సైతం పారద్రోలుతూ, కోరికలు కోరి మొక్కిన వారి కష్టాలు తీర్చుతుండడంతో రోజురోజుకూ భక్తుల

## బ్రహ్మోత్సవాల ఘడియలు ఇలా..

- 09వ తేదిన : సూర్యవాహన సేవ,బ్రహ్మోత్సవాలు ఆరంభం
- 10వ తేదీన : స్వామి వారి కళ్యాణం, తలంబ్రాలు
- 11వ తేదీన : గజవాహన,చంద్రవాహన సేవలు
- 12వ తేదీన : సింహవాహన సేవ, గరుడోత్సవం
- 13వ తేదిన : హనుమంతవాహన సేవ,చిన్న రథ సేవ
- 14వ తేదీన : బోనములు,జాతర
- 15వ తేదీన : స్వామి వారు,అమ్మ వార్ల ఊరేగింపు
- 16వ తేదీన : అభిషేకం, నాకబలి

రద్దీతో జాతర కళకళలాడుతోంది. నిత్య పూజలందుకుంటున్న స్వామి వారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 10వ తేదిన అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నారు.

## వందల ఏండ్ల స్వామి చరిత్ర..

కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి వారి చరిత్ర వందల ఏండ్ల నాటిది. స్వామి వారి దివ్య మహత్యం చాలా గొప్పదంటూ ప్రజలు చెప్పుకుంటారు. వందల ఏళ్లకు పూర్వం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల వంశమైన

**నేటి నుంచే నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు**

**10వ తేదీన ఎదురుకోళ్లు,స్వామి వారి కళ్యాణం**

**16వ తేది వరకు కొనసాగనున్న జాతర**

**జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు**

**వైభవంగా జరగనున్న ఉత్సవాలు**



రంగాచార్యులు ఈ ఆలయాన్ని వెలుగులోకి తెచ్చారని ప్రచారం జరుగుతోంది. రంగాచార్యుల వారు ఒకరోజు ఆలయ ప్రాంగణంలోని చేదబావిలో నీరు చేదుతుండగా లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రతిమ కనపడింది. ఆ తర్వాత ఆచార్యుల వారికి స్వామి వారు కలలో కనిపించి బావి సమీపంలో తాను శిలావిగ్రహం రూపంలో ఉన్నట్లు చెప్పి మాయమైనట్లు చెబుతుంటారు. స్వామి వారి కోసం ఎంత వెతికినా ప్రతిమ కనిపించలేదు.ఆ తర్వాత రంగాచార్యుల వారికి మళ్లీ కలలో సాక్షాత్కరమైన స్వామి వారు తన ప్రతిమ గల ప్రదేశాన్ని మరొకసారి సవివరంగా చెప్పినట్లు తెలుస్తోంది. స్వామి వారు తాను విగ్రహమై ఉన్న ప్రదేశానికి ఆనవాలుగా ఇటుక ఆకారంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహంలో నిక్షిప్తమై ఉన్నట్లు చెప్పి మళ్లీ మాయమైనట్లు ప్రజలు చెప్పుకుంటారు. ఆ ప్రదేశంలో ఒకరోజు రంగాచార్యుల వారు కొడవలి సహాయంతో పుట్ట మట్టి





తొలుస్తుండగా స్వామి వారి విగ్రహం తాకడంతో కొడవలి వంగి పోయిందని,అలా కొడవలిని వనచ్చినందుకు గాను స్వామి క్షేత్రం కొడవటంచ గా స్థిరపడిపోయిందని ఇక్కడి ప్రజలు పేర్కొంటారు.ఇక్కడి మరొక ప్రత్యేకత ఏంటంటే స్వామి వారు వెలసి ఉన్న ప్రదేశంలోనే ఆలయ నిర్మాణం జరిగిందని చెప్పుకుంటారు.

## కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇలవేల్పు

మానసిక రుగ్మతలతో బాధపడేవారు స్వామి వారిని కొలిచి,ఆలయంలో బస చేస్తే బాధలు తీరుతాయని భక్తుల అపార నమ్మకం. సంతానం లేని వారు ఉదయ, సాయంత్రాలు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేయడం వల్ల సంతానవంతులవుతారని భక్తులు విశ్వసిస్తారు.కోరిన కోరికలు నెరవేరిన భక్తులు స్వామి వారికి ఏనుగు, మేక, గుర్రం ప్రభ బండ్లు కట్టి ఆలయాన్ని దర్శించుకొని, ప్రదక్షిణలు చేసి బోనాలతో మొక్కులు చెల్లించుకుంటారు.

## స్వామి వారికి నిత్యపూజలు

స్వామి వారికి నిత్య పూజలతో ఇక్కడి క్షేత్రం భక్తి పారవశ్యంతో వీరాజిల్లుతోంది. కొడవటంచలో ఒకప్పుడు జాతర సమయంలోనే భక్తులు మొక్కులు చెల్లించుకునేవారు.స్వామి వారు కోరిన కోరికలు తీర్చుతుండడంతో భక్తుల తాకిడి పెరిగి జాతర సమయంలోనే కాకుండా ప్రతి రోజూ స్వామి వారికి పూజలు చేసేందుకు భక్తులు ఆలయానికి వస్తున్నారు.భక్తులు ఏదైనా కొత్త వాహనం తీసుకుంటే స్వామి వారి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేసుకుంటారు.ఆలయంలో త్రికాల ఆరగింపు నిర్వహించడం ఇక్కడి ప్రత్యేకత. ప్రతీ నెల స్వామి వారికి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు.

## భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు

జాతరకు వచ్చే భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. తాగునీటి సరాఫరా,పారిశుధ్య పనులు,రవాణా సౌకర్యం, విద్యుత్, వైద్యం, భద్రతా ఏర్పాట్లు అన్ని చేశాం. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలి.

–ముల్కనూరి భిక్షపతి,ఆలయ ఛైర్మన్

# సవాళ్ల ను అధిగమిస్తేనే సాధికారత

## పరకాల ఏసిపి సతీష్ బాబు

పరకాల, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: ఆధునిక సమాజంలో మహిళలు సాధికారత సాధించాలంటే సవాళ్ల ను సమర్థవంతంగా అధిగమించాలని పరకాల ఏసిపి సి.సతీష్బాబు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పరకాల సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పరకాల ఏసిపి సి. సతీష్ బాబు పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్స్ శ్రీలత, సంధ్యారాణి, సంగీత లను శాలువాలతో సత్కరించి బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఏసిపి సతీష్ బాబు మాట్లాడుతూ దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ లు రమేష్, శివకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్**

**ముఖ్యమంత్రికి పోస్టు కార్డులతో విన్నపం**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 08 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్టు కార్డులతో విన్నపం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకునేందుకు జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులను రాష్ట్ర సాధకులుగా గుర్తించి గౌరవించాలని అందుకు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మానిఫెస్టోలో పొందుపర్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ఉద్యమ కారులకు పెన్షన్లు, బస్, ట్రైన్ పాసులు ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అలాగే ఉద్యమకారులను సైతం గుర్తించి ఉద్యమ కారుల బంధుగా మారి ఆదుకోవాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఇతర క్యాబినెట్ మంత్రులు చొరవ తీసుకుని హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, బడితెల వెంకటస్వామి, రాష్ట్ర మహిళ నాయకురాలు దుబాసి పార్వతి, చింతల లత, బొమ్మెర రాజేశ్వరి, రాతిపెల్లి శారద, పోలవేణి రాజేశ్వరి, మల్లికాంబ, జునగరి పద్మ, సరిగంటి రజిత, లావణ్య, కుడిమేత సరస్వతి, జంబోజు పద్మ, టేకులపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను జయప్రదం చేయాలి

**మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**

స్టేషన్ ఘనపూర్, మార్చి08,మేజర్ న్యూస్(సూర్య):ఈనెల 16 న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారంజనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శిరీష్ రెడ్డి అధ్యక్షతన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శిరీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి 800 కోట్ల అభివృద్ధి పనులను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దక్కుతుందన్నారు. అందులో భాగంగా ఈ నెల 16 న అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి ముఖ్య అతిధిగా సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభకు మండలంలోని ప్రతి






గ్రామనుంచి ప్రజలు వేల సంఖ్యలో పాల్గొనే విధంగా చేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకొని సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని తెలియజేశారు.అనంతరం అంతర్జాతీయ మహిళదినోత్సవం సందర్భంగా మహిళలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య, పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,మార్కెట్ డైరెక్టర్ నీల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీలు బూర్ల లత శంకర్, గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,జిల్లా నాయకులు నీల గట్టయ్య, చేపూరి వినోద్, అంబటి కిషన్ రాజు,గట్టు రమేష్, మేకల మల్లేశం,పెసరు సారయ్య,గట్టు కొటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో ఉంటూ వ్యతిరేకంగా మాట్లాడితే ఉపేక్షించేది లేదు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి**

స్టేషన్ ఘనపూర్, మార్చి08,మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి హెచ్చరించారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శిరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కొంతమంది ఈ నెల 16 న జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను అడ్డుకుంటామని చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల అంబేద్కర్ విగ్రహం వద్ద మీటింగ్ పెట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. సమస్యలుంటే మండలాధ్యక్షుడికి జిల్లా అధ్యక్షుడికి అలాగే కమిటీలకు తెలియజేయాలి కానీ రోడ్డెక్కి మాట్లాడి పార్టీని బదునాం ఉరుకోమని అన్నారు. సీఎం సభను అడ్డుకోవడమంటే దాని అర్థం పార్టీకి వ్యతిరేకంగా పని చేయడమేనని అన్నారు.ఇటువంటివి ఇంకోసారి రిపీట్ అయితే వారిపై పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.చిల్లర మల్లర మాటలు మాట్లాడి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా చేయవద్దని అందరం ఒకటై




16 జరిగే సీఎం సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,జిల్లా నాయకులు నీల గట్టయ్య, సున్నం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న మహిళా కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

**రూ.5లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలి**

**రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలదే బాధ్యత**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**

గీసుగొండ (దుగ్గొండి) మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య): రైతులు ఎండనక వాననక కష్టపడి పంటలు పండిస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక,సరైన దిగుబడి రాక లక్షల రూపాయలు పెట్టుబడికి అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సోమిడి శ్రీనివాస్ తెలిపారు.దుగ్గొండి మండలం మాందాపురం గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు లక్ష్మి కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం పరామర్శించింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ కు మిర్చిని అమ్మటానికి తీసుకువచ్చిన మిర్చి రైతుకు ధర తక్కువ పలకడంతో పాటు ఓ పక్కన దిగుబడి రాక తెచ్చిన అప్పులు ఏ విధంగా కట్టాలి అని మనోవేదనకు గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో 27వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డారని అన్నారు.10 సంవత్సరాల నుండి గ్రామంలో కౌలుకు తీసుకొని పంటలు పండిస్తున్నారని, ఇంతకుముందే సొంత భూమిని 3ఎకరాలు అమ్ముకొని అప్పు కట్టినప్పటికీ ఇంకా సుమారుగా రూ.10 లక్షలు అప్పు ఉండటంతో మనోవేదనకు పురుగుల



మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చికి మద్దతు ధర ప్రకటించక పోవడం,మార్కెట్ కు వెళితే సరైన ధర రాకపోవడం కారణంగానే లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందని ఆరోపించారు. వారి కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షలు తక్షణమే అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ సందర్భంగా డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మిర్చి తక్షణమే కింటాకు 25వేల రూపాయలు ప్రకటించి కొనుగోలు చేపట్టి రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి లడే మోహన్ రావు, జిల్లా కమిటీ సభ్యుల గుండెకారి రాజేశ్వరరావు,మాందాపురం సొసైటీ ఎక్స్ చైర్మన్ శోభన్ బాబు,ఆడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న రంగాల్లో రాణిస్తున్న మహిళలు



## అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

**కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**ఆదర్శ పాఠశాలలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు**



కాటారం ,మార్చ్ 08 , మేజర్ సూర్య న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రత్యేకతను చాటాలని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రం లోని ఆదర్శ హైస్కూల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి డిఎస్పీ దంపతులు ముఖ్య ఆతిథిగా హాజరయ్యారు. ఆదర్శ పాఠశాలలో చదివి వివిధ రంగాల్లో ఉద్యోగాలు పొందిన మహిళలను శాలు వాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నేటి బాలికలు చైతన్యంతో ఆలోచించి చదువుకొని రాణిస్తే మహిళా అభ్యున్నతి సాధ్యమవుతుం దన్నారు. అనంతరం మహిళలకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అందరితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. మహిళా శక్తిని చాటేలా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆదర్శ హైస్కూల్ అధినేత జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తుజారిపడి

## ఇద్దరు వ్యక్తులు మృతి



నెల్లికుదురు మార్చి8 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని మేచరాజుపల్లి,పెద్ద తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులుమృతి చెందారు.శనివారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బాదావత్ శేఖర్21,భూక్య రాములు 45 శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలోగ్రామ శివారు కుమ్మరి కుంటలో చేపల వేటకు వెళ్లిఇంటికి తిరిగి రాకపోయేసరికి కుంట వద్దకు వెళ్లి చూడగావారి బట్టలుఅక్కడే ఉండేసరికికుంటలో వెతకడం జరిగిందని,సాయంత్రం 9 గంటల సమయంలో మృతుల శవాలుకనిపించాయని అన్నారు. ఈత రాకపోవడం వల్ల జారిపడి మృతి చెందారు అని మృతుని తండ్రి బద్రుఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేద్దామని ఎస్ఐరమేష్ బాబు తెలిపారు.




**సమస్యలు ఎదురైనప్పుడు మ హిళలు ధైర్యంగా పోరాడాలి**

**భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కునూరు సురేష్**

భూపాలపల్లి ,మార్చ్ 08 , మేజర్ సూర్య న్యూస్:ముందు తరాలతో పోల్చుకుంటే ప్రస్తుత తరం లో మహిళలు విభిన్న రంగాల్లో ముందు వరుసలో నిలుస్తున్నారని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కునూరు సురేష్ కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కోర్టులో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రామచందర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అఖిల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, జిల్లా న్యాయవాదులు మరియు మహిళా కోర్టు సిబ్బంది హాజరైన్నారు. ఈ సందర్భంగా కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని, అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని తెలిపారు. కలెక్టర్లు, న్యాయమూర్తులు, పోలీస్ తదితర ఎన్నో ఉద్యోగాలు మొదలుకొని ఆకాశం వరకు మహిళలు ఎన్నో అవకాశాలను సద్వినియోగం చేసుకొని ముందు నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు ఎందులోనూ తీసిపోలేరని , ఉద్యోగాలు , బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి మహిళా ఒక రోల్ మోడల్ అని పేర్కొన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు మహిళలు ధైర్యంగా పోరాడాలన్నారు. మహిళలు జీవిత మార్గంలో లక్ష్యాన్ని కష్టపడి సాధించాలన్నారు. విభిన్న రంగాలలో రాణిస్తున్న మహిళలు మరెంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎన్నో అవరోధాలను దాటి ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, మహిళా న్యాయవాదులు ప్రియాంక, వసంత, సంధ్య , సీనియర్ న్యాయవాదులు శ్రీనివాసాచారి లతీఫ్ రత్నం కిరణ్ వేషాల అనీలు మోహినొద్దిన్ తదితరులుపాల్గొన్నారు. తదనంతరం ఇలా న్యాయమూర్తి అఖిల కోర్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వనిత వాణి సీనియర్ న్యాయవాదులను మరియు న్యాయవాద సిబ్బందిని శాలువలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# గణప సముద్రం సరస్సును

# కాంట్రాక్టర్ కు తాకట్టు పెట్టారు



**ఏడు నెలలుగా చెరువులోకి వెళ్లకుండా చేశారు**

**చెరువులో వేసిన చేప పిల్లల సీడ్ పూర్తిగా ఫెయిల్ అయింది**

**సరస్సులో గతంలో ఉన్న పెద్ద చేపలను పట్టే కుట్ర చేస్తున్నారు**

**పాలకవర్గం కాంట్రాక్టర్ వైఖరికి నిరసనగా మత్స్యకారుల ఆందోళన**

**తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ కు విజ్ఞప్తి**

గణపురం మార్చి 08 మేజర్ న్యూస్ సూర్య: గణపసముద్రం సరస్సు పాలకవర్గం కాంట్రాక్టర్ కు చెరువును తాకట్టుపెట్టే కుట్ర జరుగుతుందని గణపురం మత్స్య కార్మికులు ఆరోపించారు. గణప సముద్రం సరస్సు పాలకవర్గం, కాంట్రాక్టర్ వైఖరిని నిరసిస్తూ శనివారం సాయంత్రం మత్స్య కార్మికులు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. సరస్సులో చేపలు పట్టే విషయమై శనివారం గణప సముద్రం సరస్సు సొసైటీ పరిధిలోని మత్స్య కార్మికులు దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాలకవర్గం కాంట్రాక్టర్లు ఒకటై తమ పొట్టగొట్టాలని చూస్తున్నారని చెరువులో గతంలో ఉన్న చేపలను కాంట్రాక్టర్ తమతో పట్టించి అతి తక్కువ ధరకు తరలించేందుకు కుట్ర జరుగుతుందని కార్మికులు ఆరోపించారు. కాంట్రాక్టర్ పాలకవర్గం కనుసనల్లో చెరువులో వేసిన చేప పిల్లలు ఎదగలేదని కేవలం ఏడు నెలల్లో చేపలు పట్టడం సాధ్యం కాదని గతంలో ఉన్న చేపలని వారు తరలించుకుపోయే ప్రయత్నం చేస్తున్నారని మత్స్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి వరప్రసాదంగా ఉన్న గణపసముద్రం సరస్సును కాంట్రాక్టర్ కు ధారా దత్తం చేయాలని చూస్తున్నారని. దీంతో వందలాది మంది మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఇప్పటికే 7 నెలలుగా చేపల వేటకు వెళ్లక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం నిర్ణయంతో మత్స్య కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ లు స్పందించి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు విజ్ఞప్తి చేశారు. అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున కార్మికులంతా ఏకమై ఆందోళన చేపడుతామని అన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు 25 శాతం రాయితీని వినియోగించుకోవాలి



## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రభుత్వ లక్ష్యం మేరకు ఎల్ఆర్ఎస్పై మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధి కారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచిం చారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్పై స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మాచారీ,సంబంధిత శాఖల అధికారులు, ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ ఆయా మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎల్ఆర్ఎస్ దరఖా స్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబ ద్ధీకరణ పూర్తి చేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు చేసుకుంటే 25 శాతం తగ్గింపు వర్తిస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధి కారులు ప్రోత్సహించా లన్నారు.ఈనెల 31వ తేదీ వరకు ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని, అదేవిధంగా



జిల్లాకు సంబంధించిన హెల్ప్ డెస్క్ సాయిరాం జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సెల్ నెంబర్ 9652123655లో, మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయం హెల్ప్ డెస్క్ నెంబర్ 9849302943 లో తొర్రూరు, డోర్నకల్ హెల్ప్ డెస్క్ నెంబర్ 7032796623 మరిపెడకు సంబంధించి 9000941275 నెంబర్లలో సంప్రదించి ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రతి మండల పరిషత్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనైనదని ఎంపీడీవో ఎంపీఓ లను సందేహాలు సమాచారం కొరకు సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలిపారు. మీడియా ద్వారా 2025, మార్చి 31లోపు రెగ్యులరైజే షన్ చార్జీలు చెల్లించిన అభ్యర్థు లకు 25శాతం రాయితీ లభిస్తుందని ప్రచారం కల్పించాలన్నారు. మునిసిపల్ కమీషనర్లు,ఎల్టీపీ(లైసెన్సింగ్ సర్వేయర్లు, ప్లానర్లు)లకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై అవగాహన సమావేశాలు ప్రతి మునిసిపల్, మండల, నిర్వహించాలని ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో ప్రజలకు ఈ సమాచారాన్ని త్వరగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాండ్ డెవలపర్లు, ప్లానర్స్ తో మాట్లాడి వారి సందేహాలను సంబంధిత అధికారులతో నివృత్తి కలిగించారు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి సాయిరాం జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ మహబూబాబాద్ తొర్రూరు మరిపెడ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, ల్యాండ్ డెవలపర్స్ ప్లానర్స్ లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి






వరంగల్, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందని నగర మేయర్ గుండు సుధారాణి పేర్కొ న్నారు. వరంగల్ నగరంలోని అన్నపూర్ణ ఫంక్షన్ హాలులో శనివారం జిల్లా సంక్షేమ అధికారి రాజమణి అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ,అదనపు కలెక్టర్ సంధ్యా రాణి అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మేయర్ ఉత్సవా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరం గల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడమే కాకుండా పిల్లలను కిశోర బాలికలను కూడా ముందుకెళ్లేలా కార్యక్రమంలో చేపట్టాలన్నారు.మహిళా దినోత్సవం సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో లక్ష మంది మహిళలతో పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం నిర్వహించి, మహిళలకు కానుకగా కొన్ని పథకాలు స్వీకారం చుట్టడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చెప్పడం జరిగిందని అందులో భాగంగానే ఫ్రీ బస్సు, సిలిండరు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు మరియు మహిళలకు ఇండ్లు నిర్మించుకొనుటకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం కూడా అంద జేయడం జరుగుతుందన్నారు. మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకొని మహిళా శక్తి పథకాన్ని శ్రీకారం చుట్టి మహిళలను కోటీశ్వరులుగా చేయడమమే లక్ష్యంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. 600 ఆర్టిసి బస్సుల్లో 150 ఆర్టిసి బస్సులను మహిళ సంఘాలకు నిర్వహణకు అప్పజెప్పడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూమానవునిగా ఆలోచిస్తే మహిళా పురుష లింగ అసమానత్వం ఉండదని, మహిళల పట్ల సభ్య ప్రవర్తన జరగదని కలెక్టర్ అన్నారు. భారత రాజ్యాంగంలో లింగ సమానత్వాన్ని ప్రాథమిక విధిగా చేర్చి తీసుకొని పలు చట్టాలు రూపొందించారన్నార. చట్టాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. వరంగల్ జిల్లాలో మంచి పర్యావరణ ఉందని, మంత్రులు ఎక్కు వమంది ప్రజాప్రతినిధులు మహిళలు ఉన్నారని, వరంగల్ జిల్లాలో 60 శాతంకు పైగా మంది ఉద్యోగులున్నారన్నారు. సానుకూలతను పెంచుతూ ప్రతికూలతను తగ్గిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడు అందిస్తూ ముందుకె ళ్లాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. మహిళ దినోత్సవ అంశమైన ఎక్సెలరేట్ యాక్షన్ టు వరడ్స్ వుమెన్ అండ్ యాంగ్ చిల్డ్రన్ ను దృష్టిలో ఉంచుకుని సమాజం మరియు ప్రతి వ్యక్తి యొక్క శ్రేయస్సు కోసం మనం మనల్ని మనం అంకితం చేసుకుందామని కలెక్టర్ పిలువునిచ్చారు. పిల్లలకు విద్యాపరంగా ఉన్నతమైన విద్య అందించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, ఆరోగ్యపరంగా మహిళలతోపాటు గర్భవతులకు బాలింతలకు పౌష్టిక ఆహార అందించి ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. జిల్లాలో మహిళా అధికారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో వెళుతుందన్నారు. సంస్కారం కలిగిన భావితరాలను అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు.మహిళలతో సృష్టి మనుగడ సాధ్యమవు తుందని వారిపై వివక్షత లేకుండా అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు షాలువలతో సత్కరించి ప్రశంస పత్రాలను అందించారు .అనంతరం వివిధ క్రీడలలో గెలుపొందిన మహిళలకు జ్ఞాపికాలు, ప్రశంసా పత్రాలు కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు అందించారు. సంక్షేమ శాఖ సిబ్బంది, అంగన్వాడి లచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అంతకుముందు మేయర్, జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు అధికారులు కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో ,స్థానిక కార్పొరేటర్లు సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ వసుధ, సిడిపిఓలు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై మేయర్, కలెక్టర్, అదనపు కలెక్టర్లు అధికారులు తదితరులు సంతకాలు చేశారు



## అద్భుత నిర్మాణం కోటగుళ్ల దేవాలయం

### శిల్ప సంపద ముగ్దుల్ని చేసింది

### పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ విద్యార్థులు



గణపురం రూరల్ మార్చి 08 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ళు దేవాలయ నిర్మాణం ఎంతో అద్భుతమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాకతీయుల శిల్పకళ వైభవ సముదాయాన్ని (కోటగుళ్ల)ను శనివారం హైదరాబాదు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సాంస్కృతి, పర్యాటకశాఖ, తెలుగు శాఖ విద్యార్థులు 40 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్, ఈ యాదగిరి గౌడ్ నేతృత్వంలో సందర్శించి అధ్యయనం చేశారు. చరిత్రను తెలుసుకోవడం వాటిని పరిరక్షించి భావితరాలకు అందించడం కోసం తాము రెండు రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాకతీయుల కట్టడాలను సందర్శించి అధ్యయనం చేస్తున్నట్లు ప్రొఫెసర్లు తెలిపారు. ట్రిపుల్ టి నగరం(టౌన్, టెంపుల్ ట్యాంక్) గా కాకతీయుల కాలంలో గణపురం వైభవోపేతంగా విలసిల్లిందని, కాకతీయుల నిర్మాణాల్లో ఘణపేశ్వరాలయ సముదాయం (కోటగుళ్ళు) ఎంతగానో ప్రాశస్త్యాన్ని పొందాయని, చారిత్రక గణపురం, గణపేశ్వరాలయ సముదాయం, గణప సముద్రాల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగేందర్ గౌడ్ లు వారికి వివరించారు కోటగుళ్ల అపురూప శిల్ప సంపద తమ ఎంతో ముగ్ధుల్ని చేసిందని యూనివర్సిటీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి కోటగుళ్లను సందర్శిస్తామని వారు ఈ సందర్భంగా అన్నారు.

# గరిమిళ్లపల్లి - ఓడేడు మధ్య

# తాత్కాలిక రోడ్డు పునరుద్ధరణ పనులు పూర్తి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ

### పోలీస్, పీఆర్ అధికారుల సహకారంతో రోడ్డు పునరుద్ధరణ పనులు

### కొనసాగుతున్న రాకపోకలు

### ఎమ్మెల్యే జీఎస్సార్ కు కృతజ్ఞతలు

### తెలుపుతున్న రెండు జిల్లాల ప్రజలు

టేకుమట్ల మార్చి 08 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి శివారు కలికోటపల్లి - పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మధ్య ఉన్న మానేరు వాగులో ఉన్న తాత్కాలిక మట్టి రోడ్డును కొందరు వ్యక్తులు జెసిబి తో గుంతలు తీసి, రాకపోకలకు అంతరాయం ఏర్పాటు చేశారు. కాగా, అటు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు వారి ప్రయాణాలకు ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి వచ్చింది.ఇట్టి విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పోలీసు, పీఆర్ అధికారులతో మాట్లాడి వారి సహకారంతో తాత్కాలిక మట్టి రోడ్డు పునరుద్ధరణ పనులను ఈరోజు



శనివారం పూర్తి చేయించారు. దీంతో, రెండు జిల్లాల మధ్య మానేరు వాగులో ప్రస్తుతం రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో, రెండు జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు ఉన్నారు.





# మహిళలలు తమ హక్కులు, రక్షణ మరియు సమానత్వ సాధనకై ఉద్యమించాలి

### సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్

నర్సంపేట మార్చి 8,మేజర్ న్యూస్ (సూర్య): అమెరికాలోని న్యూయార్క్ నగరంలో 1857 మార్చి 8న పని గంటల సమయం తగ్గింపుకోసం, సమానత్వం కోసం, పని ప్రదేశంలో సౌకర్యాల కల్పన కోసం, పురుషులతో సమానంగా వేతనం కోసం కాల్చివేతకు ఎదురుగా వేలాదిమంది యువ తులు, మహిళలు విరోచితంగా పోరాడి వీరనారీమణుల బలిదానంతో ప్రపంచవ్యాప్తంగా అనేక హక్కులు సాధించుకున్న మహిళలు, ఆ స్ఫూర్తితోనే నేటికీ తమపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా ఐక్యంగా సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యం లో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు సమానత్వం కోసం పోరాడి అమరులైన వీరవనితల బలిదానం రోజునే ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని. ఈరోజు అంతర్జాతీయంగా మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమైన రోజుగా నిలిచిందని అన్నారు. ఆకలి కడుపులతో చావడం కన్నా పోరాడుతూ చావడం మేలు అంటూ తెగువ ప్రదర్శించిన వీరనారీమణులు ఆనాటి అమరులు అని అన్నారు. భవిష్యత్తు పోరాటాలకు స్త్రీ జాతికి మార్గదర్శకంగా నిలిచింది మార్చి 8 అని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే దేశంలో బాల్య వివాహాల నిషేధ చట్టం, ప్రత్యేక వివాహ చట్టం , వరకట్నం నిషేధ చట్టం , సమాన పనికి సమాన వేతనం చట్టం , కుటుంబ కోర్టు చట్టం, మహిళలను అసభ్యంగా చిత్రించటాన్ని నిరోధించే చట్టం, ఆస్తి హక్కులో సమాన హక్కు చట్టం, బ్రూణ హత్యల నిరోధక చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టం, నిర్భయ చట్టం లాంటి అనేక చట్టాలు వచ్చాయని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అనేక రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతూ రాణిస్తూ అందరికీ ఆదర్శంగా వంతంగా ఉంటున్నారని తెలియజేశారు. కానీ భారతదేశంలో వినిమయ సంస్కృతి పెరిగిన తర్వాత నూతన ఆర్థిక విధానాలు వచ్చిన ఫలితంగా మహిళలపై రోజురోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగాయని స్త్రీని దేవతతో సమానంగా పూజించే భారతావనిలో మహిళలపై వేధింపులు నిత్య కృత్యమయాయ్యాన్ని




ఆవేదన వెలిబుచ్చారు. నిర్భయ లాంటి చట్టాలు ఉన్నా మహిళలపై నా దాడులు మాత్రం ఆగడం లేదని మహిళలు స్వేచ్ఛను కోరుకుంటే నిర్భయంగా ఎందుకు తిరగడం లేదని అన్నారు, ఆనాడు మనువాదము స్త్రీల యొక్క హక్కులను ఏ విధంగా హరించాలని చెప్పిన విధంగానే ఈనాటి మనువాదులు ఆ విధంగానే స్త్రీలను కించపరుస్తున్నారని విమర్శించారు. ప్రతిరోజు స్త్రీలు కుటుంబ హింస, లైంగిక హింస, రాజకీయ హింస, రాజ్యహింస ఎదుర్కొంటున్నారని అన్నారు. స్త్రీలను పండుగల పేరుతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, పూజిస్తూ ఆ స్త్రీలపైనే దాడులు జరుగుతుంటే ఎందుకు పాలకులు అరికట్టలేకపోతున్నారని ప్రశ్నించారు. దేశంలో రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగాయని కేంద్రంలోని బిజెపి పాలనలో ఒక 2023 -2024 సంవత్సరంలో నాలుగు లక్షల 70 వేల కేసులు నమోద అయ్యాయని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు చాలా పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా స్త్రీ సమానత్వం కోసం, వారికి ఉన్న చట్టాల అమలు కోసం, వారి హక్కుల కోసం అందరూ ఐక్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఎండీ ఫరిదా, బిత్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,నాయకులు బి లక్ష్మి,గణిపాక ఇంద్ర, ఉదయగిరి సరిత జెట్టి విజయ లక్ష్మి, ఇప్ప సమత తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి



జఫర్ గడ్, మార్చి 8 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మండలం లోని తమ్మడపల్లి ఐగ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో పార్టీ గ్రామంలో యువజన, మహిళా, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మార్కెట్ కమిటీ మాజి చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ జిల్లా నాయకులు బానోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ఒక్కో బూత్ కు 150మందికి తగ్గకుండా బహిరంగ సభకు వచ్చేలా చూడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగారపు అశోక్ స్థానిక మాజీ సర్పంచ్ అనిత సుధాకర్ బాబు మాజీ ఎంపీటీసీ దేవేందర్ నాయక్ గ్రామశాఖ అధ్యక్షులు బుల్లే పరుశరాములు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్లను పట్టించుకోని కడియం వర్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామస్థాయి కార్యకర్తలను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన వర్గం నాయకులు విస్మరించి సీఎం సభకు జన సమీకరణ చేయడానికి నిర్వహిస్తున్న సమావేశాలలో ఎలాంటి ప్రాధాన్యత కల్పించకుండా అవమానిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో పార్టీ అధికారం ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసిన తమకు ఎలాంటి ప్రాధాన్యం కల్పించకుండా ఇటీవల ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పార్టీలకు వచ్చిన వారికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని వారు విమర్శిస్తున్నారు. ఒకవేళ నిజంగానే ఉప ఎన్నికలు వస్తే తమ సత్తా చూపిస్తామని హెచ్చరిస్తున్నారు.

# రాజ్ కుమార్ ను సస్పెండ్ చేసే అధికారం మీకు లేదు



**సొంత నిర్ణయాలు తీసుకోవడం మానేయాలి**

**ఎమ్మెల్యే దగ్గర తమపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు**

**బీఆర్ఎస్,బీజెపితో ఏం మాట్లాడారో నిరూపించాలి**

**రాజ్ కుమార్ మద్దతు దారులు, కాంగ్రెస్ నాయకులు**

గీసుగొండమార్చ్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎంపీపీ,జడ్పిటిసి,జిల్లా కాంగ్రెస్ నాయకులైన వీరగోని రాజ్ కుమార్ ను సస్పెండ్ చేసే అధికారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి లేదని రాజ్ కుమార్ మద్దతుదారులు తెలిపారు. ప్రజాసేవలో పనిచేస్తున్న మర్రెడ్డిని సైతం పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పాలని వారు ప్రశ్నించారు.శనివారం గీసుకొండ మండలం కొమ్మాల గ్రామం వద్ద రాజ్ కుమార్ మద్దతు దారులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మద్దతు దారులు రాఘవేంద్ర,దౌడు రాజు,జె.నరేష్,దౌడు సునీల్ మాట్లాడుతూ రాజ్ కుమార్, మర్రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు చేయడం సరికాదని,దమ్ముంటే నిరూపించాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షోకాజ్ నోటీసు ఇవ్వకుండా సొంత నిర్ణయాలు ప్రకటించడం సరైంది కాదని,స్థానిక ఎమ్మెల్యే వద్ద తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ తమను దూరం పెట్టేలా చేస్తున్నారని తెలిపారు.రాజ్ కుమార్ ను సస్పెండ్ చేస్తే రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నష్టపోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు .కార్యక్రమంలో రాఘవేంద్ర,దౌడు రాజు, జె.నరేష్,కోల కుమార్ స్వామి, మహేందర్,రడం శ్రీధర్,గడ్డమీద కుమారస్వామి,దౌడు సునీల్,దౌడు బాబు ,పొగాకు బిక్షపతి,రేవంత్ రాథోడ్,కాగిత అశోక్, మహేందర్ పాల్గొన్నారు.



## త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ**

టేకుమట్ల మార్చి08 మేజర్ న్యూస్ సూర్య: ప్రస్తుత వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చే కోసం మంచి నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శీతాకాలం ముగిసి వేసవికాలం ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయని, ప్రస్తుతం చలి వాగు, మానేరు వాగు పరివాహక ప్రాంత గ్రామాలలో ఇసుక బోర్లు ఎండిపోయాయని, ప్రస్తుతం కొన్ని గ్రామాలలో గత నాలుగైదు రోజుల నుంచి మంచినీటి కొరత ఏర్పడ్డదని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారని, నీటి ఎద్దడి నివారణ కోసం సంబంధిత అధికారులు మండలంలో ప్రత్యేక చర్యలు చేపట్టి, నీటి ఎద్దడి నివారణకు జిల్లా ఉన్నత అధికారులకు ప్రత్యేక నిధుల కోసం సిఫారసు చేయాలని, గ్రామాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం మండల ప్రత్యేక అధికారులు, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రతిరోజు అందుబాటులో ఉంటూ పర్యవేక్షణ చేయాలని, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు**



కాటారం, మార్చి 08, మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషి మనిషికి ప్రేమానురాగాలు పొందుతాయని ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు అన్నారు. శుక్రవారం ఆదర్శ విద్యా సంస్థల కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆదర్శ కాలనీలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం ప్రశాంతత ఉంటుందని అన్నారు. ఈ టోర్లమెంటులో పది జట్లు పాల్గొనగా పోటాపోటీ గా హోరిగా జరిగాయి. మొదటి బహుమతి ఉదయ్-ప్రవీణ, రెండవ బహుమతి నవీన్-విజయ్, ఉత్తమ క్రీడాకారుడుగా హట్క్యార్ రమేష్ లకు బహుమతి ప్రధానం చేశారు. ఆదర్శనగర్ షటిల్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఆత్మకూరు కుమారి యాదవ్, గడ్డం కొమరయ్య, హట్కర్ రమేష్, కుమ్మరి అశోక్, ఉదారి లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, రబ్ నారాయణ, విజయ్, ప్రవీణ్, నవీన్, నందు, మహేష్, రూపేష్, వరుణ్, రితీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు నిధులు మంజూరు పట్ల హర్షం



కాటారం, మార్చి 08, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని వివిధ గ్రామాల్లో సిమెంటు రోడ్లు సి ఆర్ ఆర్ (ఎస్సీ కాంపోనెంట్) కింద 1 కోటి 90 లక్షలు, ఎం ఆర్ ఆర్ కింద రోడ్లు మరమ్మత్తులకు 2 కోట్ల 62 లక్షలు మంజూరైనట్లు కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ మేరకు నిధులు మంజూరు పట్ల వర్షం వ్యక్తం చేస్తూ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా సిమెంట్ రోడ్లు మంజూరు చేసిన పేదవారి అభిమాన నాయకుడు శ్రీధర్ బాబుకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# పోదాం వీరయ్య కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలి

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి మర్చి 08మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత అంచే లంచేలుగా పైకె దిగిన సౌమ్యుడు ప్రస్తుత అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య కు ఎమ్మెల్సీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి నమ్మిన బంటు వీర విధేయుడని 20,99 సంవత్సరంలో అప్పటి టిడిపి ములుగు ఎమ్మెల్యే చందులాల్ పై గెలుపు అలాగే 2004 టిడిపి సీత సీతక్క పై గెలుపు 2009 సీతక్క పై గెలుపు 2014 టిఆర్ఎస్ చందులాల్ పై ఓటమి అనంతరం అప్పటి కాంగ్రెస్ పార్టీ ఆదేశానుసారం 2018 లో భద్రాచలం ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్నా కూడా పార్టీకి నమ్మినబంటు ప్రతిపక్ష హోదాలో ఉండుకుంటూ అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనుడు అని భద్రాచలం ప్రజలకు నమ్మిన వ్యక్తి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో నేనున్నాను అంటూ భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు పోదాం వీరయ్య అన్నారు. టిఆర్ఎస్ హయంలో అప్పుడు కేసీఆర్ ఎన్నో ప్రలోభాలు చూపిన పార్టీని వీడి వెళ్లకుండా ఉన్నారని అతనికి ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# సర్వేంద్రియాణం నయనం ప్రధానం



### సుబ్బక్కపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### లయన్స్ క్లబ్ జనరల్ సెక్రెటరీ గుంటోజు వెంకన్న

టేకుమట్ల మార్చి 08 మేజర్ న్యూస్ సూర్య : సర్వేంద్రియాణా నయనం ప్రధానం అన్నట్లుగా ప్రతి జీవికి ఈ సృష్టిలోని అందాలను తొలగించాలంటే కండ్లు ఎంతో ముఖ్యమని లైన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ అప్తాలామిక్ గుంటోజు వెంకన్న శనివారం అన్నారు. టేకుమట్లమండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి గొల్లెపెల్లి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారిచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్వేంద్రియాణాం నయనం ప్రధానం కంటి వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వందమంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించి 40 మంది పేషెంట్లకు కంటిలో పొరలు,శుక్లములు వచ్చినట్లుగా గుర్తించి వారినిహైదరాబాదులోని పుష్పగిరి కంటి హాస్పటల్ నందు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేపిస్తామని లయన్స్ క్లబ్ జనరల్ సెక్రటరీ అప్తాలామిక్ గుంటోజు వెంకన్న తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు ఉచిత కంటి పరీక్షలు ప్రతి సంవత్సరం మా గ్రామంలో నిర్వహించాలని గొల్లెపెల్లి సంతోష్, లయన్స్ క్లబ్ వారిని గ్రామ ప్రజలు కోరడం జరిగింది అనంతరం గ్రామ ప్రజలు లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మోగి పురుగు నివారణ బాయర్ కంపెనీ వారి బికోటా తో సాధ్యం

### క్షేత్ర ప్రదర్శన ను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు



హనుమకొండ, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య: భోగి పురుగు నివారణకు బాయర్ కంపెనీ వారి బి కోటా తో సాధ్యమని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. పసరగొండ గ్రామం, దామెర మండలం పసరగొండ గ్రామంలో వరంగల్ జిల్లాలో బాయర్ కంపెనీ వారి నూతన ఉత్పాదన అయినటువంటి బికోట పై క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ క్షేత్ర ప్రదర్శన కు సుమారు 50 మంది డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు లు పాల్గొన్నారు. క్షేత్ర ప్రదర్శనలో రైతు వారి పద్ధతి అదేవిధంగా బాయర్ కంపెనీ వారి బికోట వాడిన పద్ధతిని పరిశీలించారు. డీలర్లు నేరుగా పొలం లోకి దిగి స్వయంగా చెప్పినది ఏమిటంటే , బికోట వాడిన పొలంలో మోగి పురుగు లేదని, పిలికలు అధికంగా అభివృద్ధి చెందాయని పచ్చదనం ఉందని ,దృఢమైన వేరు వ్యవస్థ గాని,రైతు పద్ధతి కంటే బికోట వాడిన దానిలో చాలా దృఢంగా ఉందని డీలర్లు స్వయంగా తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కొత్త ఉత్పాదన వస్తున్నందున మోగి పురుగు కంట్రోల్ బాగుందని,ఇలాంటి కొత్త ఉత్పాదన వస్తున్నందున రైతులు వాడుకొని తమ యొక్క పొలంలో మోగి పురుగును తగ్గించుకొని అధిక దిగుబడులో పొందాలని రైతులకు తెలిపారు. ఇదే సమయం లో బికోట 5కి. జి లు ఎకరానికి మరియు బికోట పనిచేయు విధానం పై కంపెనీ ప్రతినిధులు పి.నారాయణ రెడ్డి , సి. సి.యం జి. సతీష్ లు రైతులకు వివరించారు. దీనిని నేరుగా పరిశీలించిన విధానాన్ని చూసి డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వరంగల్ రీజినల్ మేనేజర్ టి . అశోక్ రెడ్డి,నవత అగ్రో కెమికల్స్ ఎస్. నరేంద్ర కుమార్,నాగేంద్ర ఏజెన్సీస్ జి హేలేందర్ రెడ్డి తో పాటు వరంగల్ నర్సంపేట,స్టేషన్ ఘణపూర్ డీలర్లు కూడా పాల్గొన్నారు.






# సీఎం పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి



**800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా పని చేయాలి**

**40 వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నాము**

**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, మార్చి 08,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 16 న జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.ముందుగా ఆర్టీసీ గ్రౌండ్స్ లో వంద పడకల ఆసుపత్రి, నిర్మాణ స్థలాన్ని పరిశీలించి త్వరగా స్థలాన్ని చదును చేయించాలన్నారు.అదేవిధంగా పల్లగుట్ట క్రాస్ వద్ద గలసోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో డిగ్రీ కాలేజ్ నిర్మాణం పనులు చేపట్టవలసి ఉన్నందున అందుకు అనువైన స్థలాన్ని సందర్శించి పరిశీలించడం జరిగింది.తదనంతరం పాలకుర్తి రోడ్డుకు శివునిపల్లి గ్రామ శివారున స్థలాన్ని సందర్శించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.అనంతరం స్థానిక రైతు వేదికలో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై మాట్లాడుతూ 800 కోట్ల రూపాయలతో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని, అధికారులు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలన్నారు.యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బంజారా భవన్, సమీకృత రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయం, విద్యుత్ సబ్ స్టేషన్ లు, ఏడు మండలాల వారీగా ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మంజూరైన రోడ్లకు, చిల్పూర్, వేలేరు మండలాల్లో ఎంపీడీఓ కార్యాలయలకు స్థల పరిశీలన చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదేవిధంగా ఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ రిజర్వాయర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ వరకు కాలువ నిర్మాణ పనులకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ప్రణాళికాబద్ధంగా అన్ని అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను చేపడుతూ మ్యాపులను రూపొందించాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్, ఆర్డీఓలు గోపిరామ్, వెంకన్న, ఏసీపీ భీమ్ శర్మ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. వెంకటేశ్వరరావు ఇరిగేషన్ ఎస్.ఈ. సుధీర్, డిపిఓ నాగపూరి స్వరూప,డి.డబ్ల్యూ ఓ ఫ్లోరెన్స్ , విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్,మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ, వివిధ శాఖల అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.









## రామప్పను సందర్శించిన

# వివిధ దేశాల జర్నలిస్టులు



వెంకటాపూర్(రామప్ప) మార్చి 8 మేజర్ న్యూస్ సూర్య :మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం గయాన, శ్రీలంక, నేపాల్, టాంజానియా, సురెనం, దేశాలకు చెందిన జర్నలిస్టులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు వారికి స్వాగతం పలికారు కాగా వారు రామలింగేశ్వర స్వామి దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం వారికి స్వామివారి ఆశీస్సులు తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టతల గూర్చి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించగా వారు ఆలయ శిల్పకళా అద్భుతంగా ఉందని కొనియాడారు.

పిమ్మట రామప్ప సాగర్ వద్దకు చేరుకొని బోటింగ్ చేస్తూ ఆనందించారు.వారివెంట వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్,ఆర్ఐ విజయేందర్ లు ఉన్నారు.

# నేడే శాయంపేట మండల పద్మశాలి కుల కమిటీ ఎన్నిక

శాయంపేట, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య : నేటి పద్మశాలి కుల మండల కమిటీ ఎన్నిక మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘ భవనంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడతాయని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్, హనుమకొండ జిల్లా పద్మశాలి ప్రెసిడెంట్ చందా మల్లయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలోని ప్రతి గ్రామం నుండి ఐదుగురు గ్రామ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు. శాయంపేట మండల కమిటీని ఎన్నుకునే సమయంలో గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో సహకరించాలని పద్మశాలి గ్రామ కమిటీ సభ్యులను ఈ సందర్భంగా కోరారు.

## జాతీయ స్థాయి కరాటేలో సత్తా చాటిన గూడ శ్రీ చైతన్య..!

**-ప్రతిభ కనపరచి మొదటి విభాగంలో ప్రథమ బహుమతి కైవసం**

**-శ్రీ చైతన్యను అభినందించిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు**



పాలకుర్తి మార్చ్ 08 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలంలోని లక్ష్మీ నారాయణ పురం గ్రామానికి చెందిన గూడ జయలక్ష్మీ - రవీందర్ గౌడ్ దంపతుల కూతురు శ్రీ చైతన్య మహబూబాబాద్ జిల్లాలోని గుమ్మడూర్ ఎం. జె. పి బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతుంది. ఖమ్మం జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చి బంగారు పతకం మొదటి విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది.తండ్రి రవీందర్, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న శ్రీ చైతన్యను లక్ష్మీ నారాయణ పురం గ్రామ పంచాయతీ కార్యదర్శి జిలుకర రేణు, కారోబర్ గుండెవెని కుమార స్వామి, మాజీ వైస్ ఎంపిపి గూడ దామోదర్ గౌడ్, మాజీ సర్పంచులు పోగు రుషేంద్రం, మజ్జిగ కవిత శ్రీశైలం, బండిపెల్లి మణెమ్మ, గిలకత్తుల సుధాకర్, మల్యాల సరిత పర్ష రాములు ఉప సర్పంచ్ బోడిగే ప్రదీప్ గౌడ్, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బండిపెల్లి యాదగిరి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండెవెని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మజ్జిగ కొంరయ్య, గ్రామస్తులు అభినందించారు.

## ఆర్.ఎం.పి వైద్యుని తల్లి మరణించడంతో సంతాపం తెలిపిన మండల సంఘం



పాలకుర్తి మార్చ్ 08 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రం ఆర్.ఎం.పి. పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి మండలం కమిటీ గౌరవ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ మరియు మండల సభ్యులు పోగు రమణ ల తల్లి పోగు గోపమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారిని పరామర్శించి ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిచారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు చిట్యాల వేణు, ప్రధాన కార్యదర్శి బిర్రుసోమేశ్వర్, ఉపాధ్యక్షులు పోగు శ్రీను ,కోట రామ్మూర్తి యాకూబ్ పాషా ,చిట్యాల సోమనారాయణ, వేముల శ్రీనివాస్, చిదురాల మహేందర్, పోగు సుభాసు ,అశోక్ ,నరేష్ ఓంకార్ గజ్జెల్లి వెంకన్న సతీశ్ శ్రీనివాసు మరియు సభ్యులు ఉన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలతో ప్రత్యేక గ్రామసభ







ఇనుగుర్తి, మార్చి, 08 మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామాలలో, పట్టణాలలో మహిళలకు సన్మానాలు, వారి కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఇలా వారిని గౌరవించే విధంగా వివిధ కార్యక్రమాలు సాధారణంగా నిర్వహిస్తూ ఉంటారు.కానీ దానికి భిన్నంగా మహిళా దినోత్సవం సందర్భంగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంచినీరు వృధా కాకుండా చేయడం,హానికర చెత్తాచెదారం బయట పారబోయకూడదు,చేతులు శుభ్రంగా కడిగి ఆహారం తినడం అనే మూడు అంశాలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో మహిళలతో ఒక ప్రత్యేక గ్రామ సభను ఏర్పాటు చేసి వారికి అవగాహనను కల్పించారు.ఇదే గ్రామ సభలో ఇనుగుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ జయశ్రీ, ఆశా వర్కర్ శ్రీలత, గ్రామ పంచాయతీ సిబ్బంది యాకమ్మ,డ్వాక్రా గ్రూప్ మహిళ గుజ్జునూరి సరిత,నీలమ్మ లను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద సిపిఎం పార్టీ నాయకురాలు తోట యాకమ్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం మహిళలపై జరుగుతున్న అగైత్యాలపై మహిళలంతా ఏకమై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చిన్న ముప్పారం గ్రామంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాలేరు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, ప్రతి మగవాడి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు మహిళా సాధికారత దిశగా అడుగులు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు,ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు ,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సి రెడ్డి, యశస్విని రెడ్డిల దమ్మేందో అసెంబ్లీ ఎన్నికలలోనే ప్రతిపక్ష నాయకులు చూశారు




## పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ

పాలకుర్తి మార్చ్ 08 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇంచార్జీ ఝాన్సి రెడ్డిలపై ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారికి తప్పుడు ఆరోపణలతో వినతి పత్రాన్ని ఇవ్వడం సిగ్గుచేటని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు.పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వల్ప కాలంలోనే ప్రజల మన్ననలను పొందిన మా నాయకురాల్ల పై ప్రతిపక్ష నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని,పాలకుర్తి నియోజక వర్గానికి మా నాయకురాల్లు దోచుకోవడానికి,దాచుకోవడానికి రాలేదని,బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా,యూట్యూబ్ చానళ్ల ద్వారా వ్యతిరేక ప్రచారాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు ఉన్నాయని మాపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని,మా పార్టీ నుంచి బహిష్కరించిన నాయకులు, కోవర్టులు ప్రతిపక్ష నాయకుల ద్వారా కంప్లయింట్ చేయిస్తున్నారని,ఒక్క పాలకుర్తి నియోజక వర్గంలోనే కాకుండా రాష్ట్రమంతా బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి పనులను ప్రజలు మరచి పోవాలనే మా పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో తమ స్వంత నిధులతో కాలువల్లో కూరుకుపోయిన మట్టిని తొలగించి కాలువల ద్వారా నీళ్ళను అందజేస్తున్న ఘనత మా నాయకూరలిదని,కాంగ్రెస్ పార్టీలో కోవర్టులుగా చలామణి అవుతున్న నాయకులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని,రాబోయే రోజుల్లో మీ మంచితనాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీ ఒక ఆలోచన చేస్తుందని,అంతేగానీ ఇలాంటి చిల్లర పనులు చేస్తే కాంగ్రెస్ ఊరుకోదని,కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు కొత్త, పాత అనే తేడా లేకుండా జాన్సమ్మ గెలుపుకై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని,అంతేగాని ఇలాంటి బెదిరిపులకు భయపడే రకం కాదని, ఝాన్సమ్మ దమ్మేందో మొన్నటి ఎన్నికలలోనే ప్రతిపక్ష నాయకులు చూశారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యా నాయక్,నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్,పాలకుర్తి,కొడకండ్ల,పెద్ద వంగర మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,ధరావత్ సురేష్ నాయక్,ముద్దసాని సురేష్,పాలకుర్తి ఏఎంసి చైర్మెన్ మంజుల నాయక్,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాల్లు వడ్లకొండ తార,శ్రీవర్ణ, ఎర్రబెల్లి రాఘవ రావు,బిళ్ల సుధీర్ రెడ్డి, ఉప్పుల సురేష్ బాబు,నియోజకవర్గ మండలాల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు మహిళా నాయకురాల్లు పాల్గొన్నారు.

## మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం



పాలకుర్తి మార్చ్ 08 మేజర్ న్యూస్ (సూర్య) అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవిందర్ స్థానిక జెడ్పీ స్కూల్ హెచ్ఎం శోభారాణి, కానిస్టేబుల్ అశ్విని, ఎస్సై లింగారెడ్డి సతీమణి నిర్మలా దేవి లను శాలువా కప్పి సన్మానించారు. పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సమాజంలో మహిళల ప్రాతినిధ్యాన్ని వివరించారు. సమాజంలో మహిళలలు గౌరవించబడినప్పుడే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని చెప్పారు. మూఢ నమ్మకాలు నిర్మూలనకు మహిళల పాత్ర కీలకమని అన్నారు. సావిత్రి భాయి పూలే ఆదర్శంగా ముందుకెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య,లింగాల ఘనపురం మండల విద్యాశాఖ అధికారి విష్ణుమూర్తి, పాలకుర్తి ఎస్సైలింగరెడ్డి, ఉపాధ్యాయులు యాకయ్య,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా హక్కుల కోసం పోరాటాలు సాగించాలి
## ఐప్వా రాష్ట్ర కార్యదర్శి రజిత



పాలకుర్తి మార్చ్ 08 మేజర్ న్యూస్ (సూర్య)మహిళ హక్కుల కోసం, స్వేచ్ఛ సమానత్వం కోసం పోరాటాలను కొనసాగించాలని అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) రాష్ట్ర కార్యదర్శి అనంతోజు రజిత పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని ఏసి రెడ్డి నగర్ లో మహిళ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ పురోభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైందని, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ సమాజంలో సమానత్వాన్ని చాటి చెప్తున్నారని ఆమె అన్నారు. అయితే మహిళలని ద్వితీయ శ్రేణి పౌరురాలుగా చూస్తూ వివక్ష కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనునిత్యం మహిళలపై దాడులు దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని, వాటిని ప్రతిఘటించేందుకు చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో చట్టాలు పూర్తిస్థాయిలో ఉపయోగపడడం లేదని ఆమె అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళలు వెనుకబాటుకు గురయ్యారని, పాలకవర్గాలు మహిళలని అధికారం కోసం పావుగా ఉపయోగించుకుంటున్నారని ఆమె వ్యాఖ్యానించారు. మహిళలు చదువుతో నిమిత్తం లేకుండా వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, దోపిడీ రాజ్యానికి వ్యతిరేకంగా తమ హక్కుల కోసం నికరంగా నిలబడి ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యంగా ఉండడం ద్వారానే హక్కులను సాధించుకోగలమని, రాజ్యాంగం కల్పించిన హక్కులను నిలబెట్టుకునేందుకు పోరాటాలే మార్గమని తెలిపారు. అనంతరం ఐప్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐప్వా మహిళా సంఘం జిల్లా నాయకురాలు హేమలత, మండల నాయకురాలు శేరు మల్లమ్మ, రమ, విజయ, పూలమ్మ, ధనమ్మ, శోభ, ఇందిర, సత్తెమ్మ, యాదమ్మ, లచ్చుమ్మ, మంజుల, బుచ్చమ్మ, ధనమ్మ, కొమరమ్మ, స్వరూప, సుమలత, సుభద్ర, విజయ, ఎల్లమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కై పోరాడుదాం.






### పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు.ఆగబోయిన నర్సక్క.

కొత్తగూడ ,మార్చి,08 (మేజర్ న్యూస్ (సూర్య) మహిళలపై జరుగుతున్న హింసలనువ్యతిరేకిద్దాం,హైదరాబాద్ వేధికగాజరిగే మహిళాలోకానిక అవమానకరమైన అందాల పోటీలనుఅడ్డుకోండిఅంటూఅంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా శనివారం రోజున కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పి ఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు తోలేం.నిర్మల అధ్యక్షతన సదస్సు నిర్వహించి అనంతరం స్థానిక ప్రభుత్వ ఇంటర్మీడియట్ బాలికల సంక్షేమ హాస్టల్లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు కామ్రేడ్ ఆగబోయిన నర్సక్క మాట్లాడుతూ.మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా మోసం చేస్తున్నాయో,ముఖ్యంగా మహిళలపట్ల మోడీ బీ జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరిస్తూ చైతన్య పరిచే విధంగా వారం రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాటదినంనునిర్వహిస్తున్నామని తెలిపారు. మార్చి, 08 2025 మహిళా దినోత్సవాన్ని అనేక సంక్షోభాల సమస్యల మధ్య జరుపుకుంటున్నామని, ఇంటా, బయటా తమ శక్తికి మించి శ్రమిస్తున్న మహిళల పట్ల అంతులేని వివక్ష కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.సమాజంలోనూ, కుటుంబంలోనూ నిరంతరం హింస,అణిచివేతకొనసాగుతున్నదని అన్నారు.2014 నుండి కేంద్రంలో ఉన్న బీ జే పీ పాలనలో పితృస్వామ్య పద్ధతులకు చట్టబద్ధత ఇవ్వబడిందని దీంతో దళితులు,మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని చెప్పారు.కులాంతర, మతాంతర వివాహాలలో జంటలపై హింసాత్మక దాడులు,హత్యలు, అమానుషమైన పరువు హత్యలు సర్వసాధారణ మైనవని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ మహిళలకు ఇస్తానని చెప్పిన నెలకు ఇరవై అయిదు వందల రూపాయలను,ఇందిరమ్మ ఇండ్లు తదితర హామీలను ఆటకెక్కిచ్చిందని విమర్శించారు. నేటితరం విద్యార్థిని లోకం సమాజంలో జరుగుతున్న దోపిడీ అసమానతలు పై సామాజిక అవగాహనను పెంపొందించుకోవాలని దానితోపాటు మహిళలపై జరుగుతున్న అనేక దాడులపై నేటి తరం మహిళలోకమంతా ఐక్యంగా ఉద్యమించాలని మత చందసవాదంతో మహిళలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలను వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యూ నాయకురాలు స్వప్న, రమ, లక్ష్మి, విద్యార్థినిలు వెంకటలక్ష్మి, సంధ్య, కవిత, రాధిక, సౌందర్య, శైలజ తో పాటుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బూర్కా వెంకటయ్య, శ్రీశైలం, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికతోనే సమాజ అభివృద్ధి



### -తెలంగాణ పోలీస్ శాఖ లో మహిళా సిబ్బందికి ప్రత్యేక స్థానం
### -మహిళా అధికారులు అందిస్తున్న సేవలు అభిందనీయం
### -జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్
### జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8,మేజర్ న్యూస్ (సూర్య ):
 మహిళ సాధికారికతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మరియు అన్ని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,విధి నిర్వహణలో రాణించిన మహిళా పోలీస్ సిబ్బందికి అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సంధర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు వివిధ రంగాల్లో మెరుగ్గా రాణిస్తున్నారని పేర్కొన్నారు.మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, జిల్లా పోలీసు శాఖలో పలు విభాగాల్లో మహిళ పోలీసు అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని, పోలీసు



స్టేషన్ లో రిసెప్షన్ విధులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, రైటర్ వంటి బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహి వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మహిళా సిబ్బంది కీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలోనివృద్ధులతో పుట్టినరోజు వేడుకలు జరిపిన జెల్ల ఉపేందర్

### వృద్ధులకు అన్నదానం, పండ్ల పంపిణీ





నెల్లికుదురు మార్చి 8 మేజర్ న్యూస్(సూర్య) తన కూతురు పుట్టిన రోజు వేడుకలను వృద్ధులతో కలిసిజరుపుకున్నామని జెల్లఉపేందర్ అన్నారు.శనివారం మండలంలోనిబ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందినజెల్లఉపేందర్ దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారంఅమ్మ ఒడి ప్రేమ వృద్ధాశ్రమంలోజెల్ల ఉపేందర్ వెన్నెల దంపతులప్రథమపుత్రిక వెన్సిక ఐదవపుట్టినరోజు వేడుకలసందర్భంగావృద్ధులకు అన్నదానం పండ్లను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూఆశ్రమంలోని వారంత తమ కూతురిని ఆశీర్వదించినట్లుతెలిపారు.ఈ కార్యక్రమంలోజెల్ల అశోక్ మమత,జెల్లసుగుణమ్మ,సుశీలతదితరులు పాల్గొన్నారు

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



హసన్పర్తి, మార్చి 8, మేజర్ న్యూస్ (సూర్య). కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళదినవోత్వం వేడుకలు ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. సపయి మహిళా కార్మికులకు చీరలు పంపిని చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా డిస్ట్రిక్ట్ కేబునెట్ సెక్రటరీ బూర రాంచందర్ హాజరై మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. మహిళలు అందరు ఇంట్లోనే కాకుండా సమాజానికి కూడా సేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ డిప్యుటీ గవర్నర్ పాపిశెట్టి శ్రీధర్, జాయింట్ సెక్రటరీ బొక్క కుమార్, జాయింట్ సెక్రటరీ పూర్ణచందర్, కోశాధికారి గూడూరు లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ పుల్లదుర్గారామ్, బోడ యుగంధర్, శంకర్ రావు, జి. రవికుమార్ వేల్పుల తిరుపతి, మస్నా కుమార్, ఏరుకొండ రమేష్, కీర్తి, సూరయ్య, భద్రయ్య రాంబాబు, పురుషోత్తం రెడ్డి, వి. శ్రీకాంత్, రాజేశ్వర్ రెడ్డి, దూబల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అలుముకునే చీకటిలో అరుణారుణ కిరణమే మహిళ







### -ఎంపీడీవో వేణుమాధవ్

### అడదంటే అబల కాదు,,, సబల,,

### సృష్టికి మూల కర్త "స్త్రీ" మాత్రమే

### -నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి,

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఘన సన్మానం

పెద్దవంగర, మార్చే 8, (సూర్య న్యూస్)అలుముకునే చీకట్ల లో అరుణారుణ కిరణమే మహిళా అని ఎంపీడీవో వేణుమాధవ్ అన్నారు శనివారం మండలంలోని వడ్డకొత్తపల్లి గ్రామపంచాయతీ నందు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కార్యదర్శి పరమేష్ అధ్యక్షతన నిర్వహించిన మహిళా గ్రామసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో వేణుమాధవ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అమ్మతనం చూపించే గొప్పతనం ఒక్క స్త్రీకి మాత్రమే ఉందని, మహిళ ఒక చైతన్య దీప్తి అని, ఆడది అంటే ఆదిశక్తి అని, కొనియాడుతూ ప్రతి ఒక్క మహిళ పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం మాట్లాడుతూ ఆడదంటే ఆబల కాదు సభల అని, సృష్టికి మూలకర్త స్త్రీ మాత్రమేనని, మహిళ హక్కుల సాధనలో కేంద్ర బిందువుగా ప్రతి సంవత్సరం మార్చి 8న సెలవు దినంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి కథనరంగం, సమ్మక్క సారక్కల వీరత్వం, చాకలి ఐలమ్మ తెగువ,ఇందిరాగాంధీ పరిపాలన, మదర్ తెరిసా సేవా గుణం లను ఆదర్శంగా తీసుకొని మహిళలందరూ ముందుకు సాగాలని తెలిపారు.

స్త్రీని పూజించే చోట,,

స్త్రీని గౌరవించే చోట,,,

శ్రీ రక్షించబడిన చోట,,, ప్రతిరోజు మహిళా దినోత్సవమే అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో మహిళా గ్రామసభల ద్వారా మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముత్తినేని విజయమ్మ, పాలకుర్తి నియోజకవర్గం వికలాంగుల సంఘం అధ్యక్షురాలు శివరాత్రి సుగుణమ్మ,గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కేశబోయిన మాధవి, సిఏలు ఎర్రగొర్ల కామరతి, బంధు నిర్మల, అంగన్వాడీ టీచర్లు శివారపు అరుణ, దంతాలపల్లి వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు ముత్తినేని రజిత, మున్నూరు హేమలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగొర్ల రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, కారోబార్ పరుశరాములు, మహిళా సంఘాల అధ్యక్షులతోపాటు, వివిధ సంఘాల సభ్యులు, జిపి సిబ్బంది, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



### కుల,మత విద్వేష దాడులను అరికట్టాలి

### డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్

హసన్పర్తి, మార్చి 8, మేజర్ న్యూస్ (సూర్య). అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా దళిత, బహుజన మహిళల పై పితృస్వామ్య కుల మత విద్వేష దాడులను వ్యతిరేకించాలని,ఆకాశంలో సగమని చేపుతునే బాలికలను గర్భంలోనే చంపేస్తున్నారని, దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హత్యలు హత్య చారాలకు వ్యతిరేకంగా పోరాడాలని, మహిళల హక్కులే మానవ హక్కులని,అంబేద్కర్ అందించిన ఓటు హక్కు, రిజర్వేషన్లను మహిళలు అందిపుచ్చుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ పిలుపునిచ్చారు.శనివారం హసన్పర్తి మండలం మడిపల్లి గ్రామంలో డిబిఎఫ్ ఆద్వర్యంలో శ్రామిక మహిళ దినోత్సవాన్ని డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ముందుగా కమ్యూనిటి మహిళలను శాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించిన అనంతరం బొర్ర బాబును స్మరించుకుంటు ఆయన జ్ఞాపకార్ధంగా 35 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ.. ఈ దేశ మూలవాసులైన పూలే, అంబేద్కర్ దంపతుల ఆలోచనలతో మహిళలు హక్కులపై అవగాహన పెంపోందించుకోవాలన్నారు.పూలే దంపతులు నిమ్నవర్గాలకు విద్యను అందించి ప్రశ్నించే తత్వాన్ని పెంచారన్నారు. అంబేద్కర్ మనకు భారత రాజ్యాంగాన్ని అందించి హక్కులను ప్రసాదించారన్నారు.మాత సావిత్రి బాయి, అమ్మ రమాబాయి, ముక్తి సాల్వే, ఫాతిమా షేక్, ఈశ్వరి బాయి, జల్కరి బాయిల, చాకలి ఐలమ్మల త్యాగాలను మహిళ మణులు మరవద్దన్నారు.మహిళలు పోరాడే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శులు మేకల అనిత, చుంచు నరేష్, నాయకులు బొర్ర రాజశేఖర్, లత, మరియ, రాధిక, ప్రసన్నకొమల తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్,



పెద్దవంగర, మార్చే 8, (సూర్య న్యూస్)రైతులకు నీటి కొరత సమస్య లేకుండా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు శనివారం మండలంలోని రెడ్డి కుంట తండాలో నీటి కొరత సమస్యను తీర్చేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఝాన్సీ రెడ్డి సొంత ఖర్చులతో కాలువలను శుభ్రం చేయడంతో నీటి ప్రవాహం తేలికగా ఉండి చివరి ఆయకట్టవరకు వెళుతుందని అన్నారు. కొరిపల్లి, ఆర్సి తండా, పోచారం, బొమ్మకల్ గ్రామాల నుండి వెళ్లే సాగునీటి కాలువలలో చెట్లు మట్టి కట్టలు ఉండడం వలన నీరు చివరి పంట భూమి వరకు వెళ్లకపోవడంతో పంటలకు నీటి సమస్య ఏర్పడుతుందని జెసిబి సహాయంతో చెట్లను మట్టికుప్పలను తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు, మండల యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ లు జగ్గు నాయక్, భానోత్ వెంకన్న, జాటోత్ వెంకన్న, భరత్, గోపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా మహిళా దినోత్సవ వేడుకలు



తరిగొప్పులమార్చ్ 8 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండలంలోని భోజ్యతండా గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో భాగంగా శనివారం రోజున గ్రామపంచాయతీలో మహిళా దినోత్సవ వేడుకలను గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లు, భోజ్య తండా అంగన్వాడి టీచర్ లావుడ్య బుజ్జమ్మ , రూప్ల తండా అంగన్వాడి టీచర్ భూక్య స్వరూప, ఆశ వర్కర్ జాటోత్ హంస ,వివో అధ్యక్షురాలు, భూక్య రుక్కమ్మ పంచాయతీ కార్యదర్శి మమత గార్లకు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోమ్లాల్ నాయక్ గారు, లావుడ్య తిరుపతి గారు, ఫీల్డ్ అసిస్టెంట్ మూడవత్ రవి గ్రామంలోని మహిళలు అందరూ గ్రామసభలో పాల్గొనడం జరిగింది

## హరిపిరాల పాఠశాల లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### - క్రమశిక్షణ తో చదివి విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

### - ప్రధానోపాధ్యాయులు సి హెచ్ దర్గయ్య



తొర్రూర్ మర్చి09(సూర్య న్యూస్):మండలం లోని హరిపిరాల గ్రామం లోని ఎంపిపిస్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం,నిర్వహించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులే ఉపాధ్యాయులగా వ్యవహారి%శీ%చి పాఠ్యంశాలను బోధించారు, ఈకార్యక్రమములో డి ఈ ఓగా లోకేష్,విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారి గా నంధిత,ఐదవ తరగతి,హెచ్ సహర్షా బాధ్యతలునిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల సి హెచ్ దర్గయ్య పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు క్రశిక్షణ తో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, చదువు తో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని విద్యార్థులు కు తెలియజేశారు ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు,ఆర్ లత,బి. శ్రీనివాస్,అనురాధ,సరిత,జి శ్రీనివాస్,టి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సమాజంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్



హసన్పర్తి, మార్చి 8, మేజర్ న్యూస్ (సూర్య).సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమైందని 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ గ్రామపంచాయతీ వద్ద మహిళా పారిశుద్ధ్య కార్మికులకు చేనేత వస్త్రాలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శివకుమార్ మాట్లాడుతూ.. మహిళలు స్వయంకృషితో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పరిశుద్ధ పారిశుద్ధ్య కార్మికుల సేవలు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడు సుమన్, ఆర్మీ శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి దాట్ల సునీల్, పెద్దమ్మ కుమారస్వామి, శీలం బిక్షపతి, మహిళా మోర్చా నాయకులు గుడిశాల లలిత, మీసర కొండ సాంబయ్య, రాజేందర్, కుంభకర్ సాయి, శివకృష్ణ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే మహిళ బిల్లు



### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

హసన్పర్తి, మార్చి 8, మేజర్ న్యూస్ (సూర్య). కేంద్రములోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33% శాతం బిల్లు అగ్రవర్ణాలు లబ్ది పొందేందుకే తీసుకవచ్చారని, పటేళ్ల స్థానములో... పటేల్ అమ్మలు, దొరల స్థానంలో దొరసానమ్మలను చట్టసభల్లో తీసుకువచ్చేందుకు ప్రధాని మోడి సిద్ధం అయ్యారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వడ్డేపల్లి రోడ్ కనుకదుర్గ కాలనీ లో ఓ ప్రవైట్ వేడుక మందిరములో బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షురాలు మాధం పద్మజాదేవి అధ్యక్షతన శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. మొదట చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు స్త్రీ లేనిది సృష్టి లేదని.. ఏ రంగంలోనైనా స్త్రీలు ముందు వరుసలో ఉన్నారని చెప్పారు. 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటి వరకు రాష్ట్రంలో 8 మంది మాత్రమే బీసీ మహిళ ఎమ్మెల్యేలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5% శాతం లేని అగ్రవర్ణ మహిళలు 58 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైనట్లు చెప్పారు. మహిళా సాధికారత సాధించాలంటే మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట పెట్టాలని, ఉద్యమానికి మహిళలంతా సమ్మక్క సారాలమ్మ, రాణి రుద్రమదేవిలు, చాకలి ఐలమ్మగా తయారు కావాలని పిలుపునిచ్చారు. కులాల వారిగా సంఘటితమైనప్పుడే బీసీ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని చెప్పారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ మాట్లాడుతు.. మహిళలు ఎంచుకున్న రంగాలలో రాణించాలని సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని కొనియాడారు. విద్యతోనే మహిళా సాధికారిక సాధ్యమని సృష్టించేశారు. బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి మణి మంజరీ మాట్లాడుతు.. మహిళలంతా సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకునని సమాజంలో రాణించాలని సూచించారు. మహిళలంతా ఆర్థికంగా, బలంగా మారడంతో సామజిక, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుతారు అని అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు శాలువా, మెమొంటోతో అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి నాయిని నీలిమ, బీజేపి కార్పొరేటర్ గుజ్జుల వసంత,బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మలా శోభారాణి, బీసీ మహిళా సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ మహిళా రాష్ట్ర, జిల్లా నాయకురాలు సమత, సంధ్య, తార, గుంటి స్వప్న, సుశీల పూజిత, మానస, ప్రమోద బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసగాని అశోక్, అరేగంటి నాగరాజు, చిర్ర సుమన్, పంజాల జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత



### - తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి

### - విశ్రాంత మహిళ ఉద్యోగులకు ఘన సన్మానం

మరిపెడ,మార్చి 08,మేజర్ న్యూస్(సూర్య):సృష్టికి మూలం మహిళ అని,ప్రతి మనిషి జీవితం మహిళలు ప్రసాధించినవేనని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గాదె అశోక్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ గదిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత మహిళ ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అశోక్ రెడ్డి మాట్లాడుతూ సృష్టికి మూలం మహిళలు అని, మహిళలు లేనిదే సృష్టిలేదన్నారు. స్త్రీలను అన్ని వేళలా గౌరవించే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉండన్నారు. ఓర్పు సహనం కుటుంబ ఎదుగుదలలో మహిళల పాత్ర గొప్పదని తెలిపారు. మహిళా భాగస్వామ్యం లేకుండా సమాజం అభివృద్ధి చెందదన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైందన్నారు. అనంతరం విశ్రాంత మహిళ ఉద్యోగులకు నడక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గోడిశాల వీరయ్య,గౌరవ అధ్యక్షులు వై.రామూర్తి, కోశాధికారి కొమురయ్య, కార్యదర్శి జి.వెంకన్న, ఉపాధ్యక్షులు షేక్. మదార్, కార్యవర్గ సభ్యులు భాషిపంగు వెంకన్న, ప్రేమలత,కమల,ఉషప్రియ, మణి,చాంద్ బీ,పాపయ్య, బాల్యానాయక్,పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాణీ విద్యా నికేతన్ హై స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




వరంగల్, మార్చి 08 , మేజర్ న్యూస్ సూర్య, వరంగల్ ఎస్ ఆర్ ఆర్ తోటలో గల వాణీ విద్యా నికేతన్ హైస్కూల్ లో ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ స్వరూప మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ఝాన్సి లక్ష్మి బాయి నిజాం రాజాకారుల ఉద్యమంలో చాకలి అయిలమ్మ కాకతీయులతో సమ్మక్క సారలమ్మ లు వీరోచితంగా పోరాడిన చరిత్ర మనందరికీ తెలిసిందే, తెలంగాణ ఉద్యమంలో మహిళలు వంటా వార్పు బతుకమ్మ లతో పోరాటం చేసి రాష్ట్రం సాధించుకున్నారనీ అన్నారు. మహిళలకు చట్ట సభలలో సరియైన గుర్తింపు రావడం లేదు దేశం లో 50 శాతం పైగా జనాభా కలిగిన ఉన్నాం మన జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో ప్రాతినిద్యం కోసం పోరాడుదాం మన వాటా సాధించు కుందామ్ అని వాణీ విద్యా నికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 32 వ డివిషన్ కార్పొరేట్ పల్లం పద్మ, 33 వ డివిజన్ కార్పొరేటర్ అరుణ, వాణీ విద్యా నికేతన్ ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికులకు ఘనంగా సన్మానం.

### మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి.

### మండల బిఆర్ఎస్ నాయకులు.



నర్సింహులపేట మార్చి 8 సూర్య మేజర్ న్యూస్. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళ కార్మికులకు ఘన సన్మానం, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి, మండల టిఆర్ఎస్ నాయకులు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని బిఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో జిపి మహిళ పారిశుధ్య కార్మికులను బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సాలువాలతో సత్కరించారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్, నాయకులు ఎండి మదార్, బానోత్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ మిత్రుడికి ఆర్థిక సాయం..



నడి కూడ మార్చి 7 మేజర్ న్యూస్ సూర్య:నడికూడ మండలం వరికోల్ గ్రామ ఆర్.ఎం.పి ప్రాక్టీషనర్ దేవు రమేష్ తండ్రి దేవు సమ్మయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా.. తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆదే శాల మేరకు.. శనివారం వారి స్వగ్రామమైన కొప్పుల గ్రామానికి వెళ్లి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,మండల కమిటీ తరపున 5000 రూ.. లు. ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, కోశాధికారి మార్త సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా కానిస్టేబుల్ లకు, పంచాయితీ పారిశుద్ధ మహిళ కార్మికులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ సురేష్.



నర్సింహులపేట మార్చి 8 సూర్యా మేజర్ న్యూస్.మండల పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కానిస్టేబుల్ లకు గ్రామపంచాయతీ పారిశుద్ధ మహిళా కార్మికులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్ఐ మాలోత్ సురేష్. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం



పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా కానిస్టేబుల్ మమత , ఉషశ్రీలతో పాటు గ్రామపంచాయతీ పారిశుద్ధ మహిళ కార్మికులు సాలువాతో సత్కరించి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు ఎస్ఐ సురేష్. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న, కానిస్టేబుల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు.

### కొత్త గూడ,ఎస్. ఐ. పి. కుశ కుమార్.

కొత్తగూడ, మార్చి,08 (మేజర్ న్యూస్ (సూర్య)మైనర్ బాల బాలికలు వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని కొత్తగూడ ఎస్ఐ పి కుషకుమార్ హెచ్చరించారు. శనివారం నాడు కొత్తగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాదె వాగు దగ్గర వాహనాలతనిఖీనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్ బాలబాలికలకు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్లు ట్రాఫిక్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.వాహనదారులకు జరిమానాలు విధించడం మా అభిమతం కాదని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపైపైనులువిధిస్తామన్నారుస్పీడ్ లేజర్ గన్, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ పని తీరును వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే 70 శాతం ప్రమాదాల భారీ నుండి తప్పించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని




అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లి, దండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠిన తరంగా ఉన్నాయని అన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారు

### ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ

గూడూరు/ మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని మహబూబాబాద్ జిల్లా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గ్రామంలోని లక్ష్మీ తండాలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పనిచేస్తున్నారని అన్నారు ప్రతి సంవత్సరం ప్రభుత్వం మహిళా దినోత్సవం కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో మహిళలు ఇంకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆమె కోరుకున్నారు. ఈ



సందర్భంగా మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా మహిళా దినోత్సవం



### -డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత

దంతాలపల్లి,మార్చి 8 (సూర్య న్యూస్ ): ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరిపినట్లు దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ చైతన్య,డాక్టర్ కవిత తెలిపారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తామని, వివిధ రంగాల్లో మహిళ సాధికారతను పెంపొందించడం,వారి కృషిని అభినందించడంతోపాటు,లింగ సమానత్వం పై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ రోజు ప్రాముఖ్యత అన్నారు. మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండడమే కాకుండా వారి వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్తహీనత,థైరాయిడ్, గుండెజబ్బులు,మధుమేహంతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం ముందస్తు ఆరోగ్య పరీక్షల్ని చేసుకోవాలని సూచించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి.

### సమానత్వం, సాధికారత సాధించేలా ముందుకు నడవాలి. కొత్తగూడ ఎస్. ఐ. పి.కుశ కుమార్.

కొత్తగూడ, మార్చి 08 (మేజర్ న్యూస్ (సూర్య)మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని కొత్తగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ కానిస్టేబుల్ షన్ను ను కొత్తగూడ ఎస్ఐ తన సిబ్బందితో కలిసి సన్మానించారు..ఈ సందర్భంగా కొత్తగూడ ఎస్. ఐ కుశ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించాలన్నారు. ఆధిపత్యం, అణచివేతలు, ఆకలి, అవమానాలు, హత్యలు, అత్యాచారాలు, అసమానతలు, సామాజిక, లింగ వివక్షత లేని నూతన సమాజ నిర్మాణం కావాలని చెప్పారు. సమానత్వం, సమాన అవకాశాలు, సాధికారతను సాధించేలా మహిళలు ముందుకు నడవాలనిఆకాంక్షించారు.మనకు జన్మనిచ్చిన తల్లులకు, మహిళా చైతన్యం, హక్కుల కోసం పోరాడిన చదువు మూలమైన తల్లి సావిత్రి బాయి పూలే, సేవకు నిలువెత్తు చిహ్నమైన మదర్ థెరిస్సా, పోరాటానికి ప్రతిరూపమైన చాకలి ఐలమ్మ, సామ్రాజ్యవాదంపై




పోరాడిన మట్టిబిడ్డలు సమ్మక్క సారలమ్మకి ఇంకా వివిధ రంగాల్లో రాణించిన, రాణిస్తున్న, ప్రజా పోరాటాల్లో భాగమై శ్రమిస్తున్న ఎందరో, మరెందరో స్ఫూర్తికెరటాలైన వారందరికీ సెల్యూట్ చేస్తున్నాం. సమానత్వం కోసం సాగిన సమరమే ఈదినోత్సవం కాబట్టి ఆకాశంలో సగ భాగమైన మహిళలు అవకాశాల్లో,అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదగాలన్నారు. శ్రమలో పుట్టి, పెరుగుతున్న శ్రామిక నారీమనులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి



ఎంపి వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ ప్రతినిధి మార్చి8 మేజర్ న్యూస్(సూర్య)బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం,కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని,మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు.సాయిరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025 కు ఎంపి వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో స్నేహభావం,క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు కార్నీవాల్ యాజమాన్యం వారికి అభినందనీయమన్నారు. తన స్వగ్రామం గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు.మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్,సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు. జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని,మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు.క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

# పిసిసి మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మహేష్



### -కష్టపడ్డ వారికి నామినేటెడ్ పదవి ఇవ్వాలని వినతి పత్రం

వరంగల్ టౌన్, మార్చి 8 ,మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం 25 సంవత్సరాలు కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ పిసీసీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను వారి నివాసంలో 14 వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని అన్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా తాను చేసిన సేవ కార్యక్రమాలను అందించడం జరిగిందని తెలిపారు. కష్టపడ్డ కార్యకర్తగా తనను గుర్తించి రాష్ట్రస్థాయి నామినేట్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్ని, సీనియర్ నాయకులు సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, యూత్ నాయకులు తోట రాకేష్ తదితరులు పాల్గొన్నారు

### యాదవ హక్కుల పోరాట సమితి మండలాధ్యక్షుడు ఎన్నిక





తరిగొప్పుల మార్చ్ 8 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సుంకరి రవీందర్ యాదవ్ ఏకగ్రీవంగా అనుకున్నారు . ఇందుకు సహకరించిన యాదవ సంఘం సభ్యులందరికీ నూతనంగా ఎన్నికైన రవి యాదవ్ ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘం సమస్యల పై పోరాడే అందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ గారు మరియు జిల్లా ఉపాధ్యక్షులు చెవుల పరుశరాములు యాదవ్ , నర్మెట్ట మండల అధ్యక్షుడు చెవుల రాజు, యాదవ సంఘం సభ్యులు సుంకరి రాజు గౌలుసుల సారయ్య సుంకరి అనిల్ రఘుపతి బూస రజినీకాంత్ రాజు శ్రీధర్ గుండెబోయిన రాజు మల్లేశం కర్రె బాలాజీ మంద మహేష్ సుంకరి సారయ్య గాలి నాగరాజు, సుంకరి సమయ్య తదితర యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### బాధితుడు బుర్కా పాపయ్య ను పరామర్శించిన భారాస సీనియర్ నాయకులు




గూడూరు మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోనిమచ్చర్ల గ్రామ పంచాయతీకి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్కా పాపయ్య కు చెందిన సాయి శ్రీకాంత్ టైలర్ లో గురువారం రాత్రి కరెంటు షార్ట్ సర్క్యూట్ తో సుమారుగా లక్ష యాభై వేలకు పైగా నష్టం జరిగిన విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ వెంటనే ఫోన్ చేసి పాపయ్య తో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించగా మండలం బారసా సీనియర్ నాయకులు పాపయ్య టైలర్ షాపు దగ్గరకు వెళ్లి పాపయ్య ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు,ఈ కార్యక్రమంలో. గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు గూడూరు మండల. టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్ గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ పిఏసిఎస్ డైరెక్టర్ ఎడ్ల రమేష్ గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య గారు పాల్గొన్నారు.

## స్త్రీలను గౌరవిద్దాం వారికి అండగా ఉందాం
## పరకాల ఏసీపీ సతీష్ బాబు



శాయంపేట, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం మహిళా కానిస్టేల్ లు అయిన ఎస్ లులీన,డి స్రవంతి, ఆసియా బేగం లను పరకాల ఏసీపి సతీష్ బాబు పాల్గొని వారికి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రపంచంలో స్త్రీ లేకపోతే మానవ మనుగడ లేదని, స్త్రీ శక్తి ఎంతో గొప్పదని, స్త్రీలను గౌరవించడం మన బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. సృష్టికి మూలం స్త్రీనేనని, స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతా మూర్తులు కొలువై ఉంటారని, సమాజంలో శ్రీ పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాయంపేట సిఐ రంజిత్ రావు, ఎస్సై జక్కుల పరమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో సత్యం ను పరామర్శించిన
## కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్



వరంగల్ ప్రతినిధి మార్చి8 మేజర్ న్యూస్ (సూర్య)శివ నగర్ లో ఇటీవల కోతుల దాడిలో గాయపడిన బత్తుల సత్యంను పోపా రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ పరమార్శించారు. గత వారం రోజుల క్రితం బజారు నుండి తన ఇంటికి వస్తూ ఇంట్లోకి వెళుతున్న సమయంలో ఆయన ఇంటి ముందు ఉన్న కోతుల గుంపు ఒక్కసారే దాడి చేయడంతో భయంతో పరిగెత్తడంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. బాటసారులు తక్షణమే స్పందించి కోతులను వెళ్లగొట్టడంతో ఆయన కేవలం దెబ్బలతోనే బయటపడ్డాడు. శనివారం సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్ బాధితుడి స్వగృహానికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముల్కనూరు డెయిరీ బ్రోచర్, డైరీల ఆవిష్కరణ




భీమదేవరపల్లి, మార్చి 08(మేజర్ న్యూస్ సూర్య):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముల్కనూర్ మహిళా స్వకృషి డెయిరీ లో అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ అధ్యక్షతన శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముల్కనూర్ డెయిరీ పనితీరు, పాడి రైతులకు అందిస్తున్న సేవలు, డెయిరీ విశిష్టత ను గూర్చి తెలిపే విధంగా, కొత్తగా తయారుచేసిన డైరీ, బ్రోచర్ ను అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి స్థాయిలో అత్యధిక పాలు సరఫరా చేసిన సభ్యులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం డెయిరీ మహిళా సిబ్బందిలో నలుగురు ఉద్యోగులను ఎంపిక చేసి పురస్కారాలు అందజేశారు. ఇందులో పింగళి రజిత, కొండం సుజాత, సులోచన, శోభారాణి, రాజేశ్వరి, రమాదేవి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కొరకు పోరాటం చేయాలి



ఐద్వా తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత

తొర్రూరు. మార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య)మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలందరూ మహిళా సాధికారత కోసం పోరాటాలలోకి రావాలని ప్రగతిశీల మహిళా సంఘం తొర్రూరు మండల కార్యదర్శి బొల్లం మమత పిలుపునిచ్చారు. శనివారం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ సభ మండల అధ్యక్షురాలు బోరా మనమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా బొల్లం మమత పాల్గొని మాట్లాడుతూ, ప్రపంచ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేనిదే జననము లేదు. స్త్రీ లేనిదే గమనం లేదు. స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు. స్త్రీ లేనిదే అసలే సృష్టి లేదు. అలాంటి స్త్రీ నేటికీ అబల లాగానే ఉంటుంది తప్ప సభలగా ముందుకు పోలేకపోతున్నారని ఆమె తెలిపారు. ఆదునిక యుగంలోనూ అడుగడుగున అవమానము వివక్ష కొనసాగుతున్నది. గృహిణి లేకుండా ఇల్లు నడవడం అసాధ్యం అయినప్పటికీ మహిళా తన ప్రాముఖ్యతను నిరూపించుకోవాల్సి వస్తుంది. చాలామంది మహిళలు ఇప్పటికీ పురుషుల నిర్ణయాలపైనే ఆధారపడవలసి ఉంది. 1910 నుండి అంటే 115 సంవత్సరాల నుండిమొదలైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా మహిళలు ప్రతి సంవత్సరం మార్చి 8న నిర్వహిస్తూ, మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరుగుతున్న పోరాటాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సనాతన ధర్మం పేరా మళ్లీమూడాచారాలను. మూఢనమ్మకాలను. సతిసాగమనం. మనుధర్మ శాస్త్రం. వితంతు విధానం. బాల్య వ్యూహాల లాంటి శిరోగమన విధానాలను తీసుకురావాలని చూస్తుందని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళల మీద పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా దళిత గిరిజన మహిళలపై డాక్టర్లు మేధావులు రచయితలపై అత్యాచారాలు దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలం అయ్యాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల సరోజన, తిమ్మిడి రమ, బండి ఉమా, బోర ఏకాంత, చిట్ల పూలమ్మ, బాణాల ఉమా, ఎల్లమ్మ, పుష్ప, కవిత తదితరులు పాల్గొన్నారు.

# గోల్డెన్ ఓక్ స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






వరంగల్ ప్రతినిధి మార్చి8 మేజర్ న్యూస్(సూర్య)అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని వర్గాల మహిళలు, బాలికలకు, హక్కులు. సమానత్వం. సాధికారత" అనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గంట రవి కుమార్ ఆధ్వర్యంలో శనివారం శివనగర్ లోని గోల్డెన్ ఓక్ స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మహిళా ఉపాధ్యాయులను ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. వివిధ రకాల ఆటల పోటీలను ఇతరత్రా కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందచేశారు. అనంతరం గంట రవి కుమార్ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మార్చి 8న మహిళల విజయాలను గౌరవించడానికి,లింగ సమానత్వాన్ని సమర్థించడానికి జరుపుకుంటారని అన్నారు. అలాగే ప్రపంచ వ్యాప్తంగా మహిళల సామాజిక,ఆర్థిక, సాంస్కృతిక,రాజకీయ విజయాలను జరుపుకోవలసిన ప్రాముఖ్యతను అంతర్జాతీయ మహిళా దినోత్సవం తెలియజేస్తుందని అన్నారు. కొనసాగుతున్న లింగ అసమానతల గురించి అవగాహనపెంచడం కోసం, ప్రపంచవ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాల కోసం వాదించండం ఈఅంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ విజయ్ కుమార్,ప్రిన్సిపాల్ మనోహర్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత కు జరగనున్న సన్మాన సభను విజయవంతం చేయాలి



## జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ
## మాజీ చైర్మన్ మారపాక రవి

ధర్మసాగర్ మార్చి 8 (మేజర్ న్యూస్) మార్చి 18న స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను సన్మానించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోనీ ఎస్సీ కమిటీ హాల్ లో శనివారం బొడ్డు శాంతి సాగర్ అధ్యక్షతన సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు దయాకర్, మారపాక రవి లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల కాలంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని చేపట్టి చివరిదశలో ఏబిసిడి వర్గీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడానికి వారు హర్షించారు. మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని చేపట్టి విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లాడని వారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులుబొడ్డు దయాకర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఈదుమూడిలో ప్రారంభమై ఢిల్లీ గద్ద వరకు చేయడానికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొందని అన్నారు. వరంగల్ పులిబిడ్డ అయిన మందకృష్ణ మాదిగ సారథ్యంలో దశాబ్దాల కాలం పాటు మాదిగ రిజర్వేషన్ల కోసం పోరాటం జరిగిందని ఈ పోరాటం గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) మాదిగ రిజర్వేషన్లు స్వాగతిస్తూ అనుకూలంగా తీర్పు ఇవ్వడాని కై మందకృష్ణ మాదిగ ఎన్నో శ్రమలకోర్చార ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి ,గాదెపాక అయోధ్య కనకం రమేష్, గుర్రం యాదగిరి బొడ్డు ప్రభుదాస్, మాచర్ల రవి మంద ఆరోగ్యం, కమలేష్, భైరపాక బాలస్వామి, బొడ్డు రమణాకర్ ,శంకర్ ,ప్రభుదేవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కానిస్టేబుల్ అమూల్యకు సత్కారం




దామెర: సూర్య(మేజర్ న్యూస్)దామెర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్ అమూల్యను పరకాల ఏసిపి సతీష్ బాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువా మరియు జ్ఞాపిక తో సత్కరించారు. ఈ సందర్భంగా ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నింటిలో రాణించాలని కుటుంబాలు సైత%శీ% ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ సత్కార కార్యక్రమంలో పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు,పరకాల సిఐ క్రాంతి కుమార్,దామెర ఎస్ ఐ అశోక్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తరిగొప్పుల మార్చ్ 8 మేజర్ న్యూస్ (సూర్య) 2005 -06 చదువుకున్న విద్యార్థులు శనివారం రోజున ఆత్మీయ సమ్మేళనాన్ని వైభవంగా నిర్వహించారు పూర్వ విద్యార్థులు ఒకరికొకరు కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాటి రోజుల్లో మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే ఉన్నాయని ఆ రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు 20 సంవత్సరాలు తర్వాత కూడా తమను గుర్తుంచుకొని పాఠశాలకు పిలిపించి సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని ఉపాధ్యాయులు తెలిపారు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమశిక్షణతోనే ఈరోజు మేము ఈ స్థాయిలో ఉన్నామని ఉపాధ్యాయులు యాదగిరి రవీందర్ రెడ్డి బలతెరిస్సా మేడమ్, శ్రీధర్ రెడ్డి సంపత్ ,సంబరాజు , ప్రవీణ్ ఉపాధ్యాయ బృందంతోపాటు పూర్వ విద్యార్థులు గుడిపాటి కృష్ణ కుమార్, బెల్లం శ్రీకాంత్. మ్యాక రవి గుంటి మహేష్ సతీష్ . గుంటి అనితా, ఇరుమాళ్ళ అనితా, బెల్లం శ్రీకాంత్, మ్యక రవి,తదితరులు పాల్గొన్నారు

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



దామెర:సూర్య(మేజర్ న్యూస్)కోకిలవాయి గ్రామంలోని చంద్రగిరి శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. మార్చి 12వ తారీకు బుధవారం నుండి 27 వ తారీకు గురువారం వరకు జరుగునున్న శ్రీ చంద్రగిరి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవములు మరియు కళ్యాణోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సందర్భంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా మరియు ఎండ తాపం తగలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.










**- మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ.**

**-మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి.**

**మహిళల అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.**

**కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుంది.**

**-మహిళా దినోత్సవ సందర్భంగా కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభం.**

**-ప్రతి ఒక్క మహిళ భాగస్వామ్యంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్, డి ఆర్ డి ఏ అధికారులు.**

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

సంగెం, మార్చి 08 (మేజర్ న్యూస్ సూర్య )కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందని మహిళా దినోత్సవం సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం సంగెం మండల కేంద్రంలోని శాంతి మహిళా సమైక్య భవనం నందు సంగెం మండలనికి చెందిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో భూమి కోల్పోయిన రైతు కుటుంబ మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా కుట్టు శిక్షణ ఇప్పించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సత్య శారద , అడిషనల్ కలెక్టర్, డిఆర్ డి ఏ అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అంతకముందు మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి, మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాకతీయ మెగాటెక్సిల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.

తద్వార మహిళలకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశములు అందుతాయని, మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. సంగెం, గీసుగొండ మండలాల పరిధిలోని 18 నుండి 35 సంవత్సరంల లోపు వయసుగల మహిళలు అర్హులని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్క కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని , రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్క మహిళ భాగస్వామ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. మహిళల అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కార్యక్రమాలు చేపట్టామని, మహిళలు తమ హక్కులను తెలుసుకొని వాటిని ఉపయోగించుకుని అభివృద్ధి చెందినప్పుడే సాధికారికత సాధ్యమవుతుందన్నారు. మహిళలు వ్యాపారవేత్తలుగా, ఎంటర్ప్రెనూర్ గా,బిజినెస్ ఉమెన్ గా చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,త్వరలోనే ఉమెన్ ఎంపవర్మెంట్ కు సంబంధించి స్మాల్

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు..




**మహిళలను సన్మానించిన మాజీ సర్పంచ్ స్రవంతి రెడ్డి...**

పరకాల రూరల్ మార్చి 8 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం నాగారం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదిక నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మహిళా సోదరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు మాజీ సర్పంచ్ కట్కూరి స్రవంతి రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరానికి మహిళలే మహారాణులని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని అన్నారు. అనంతరం మహిళా మణుల ను శాలువా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి ఉద్యోగులు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దండెంపల్లి కుటుంబ సభ్యుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నెల్లికుదురుమార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య)నైనాలలో సతీమణిని సన్మానం...మండలంలోని నైనాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు దండేంపల్లి వెంకట సాయిలు ఆధ్వర్యంలోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తన సతీమణి యాకలక్ష్మి, కోడలు ఉమాదేవి, మనమరాలు సహస్ర(సాయమ్మ)లను దుశాల్వాతో సత్కరించారు. వెంకట సాయిలు మాట్లాడుతూ..కుటుంబ సభ్యులను సత్కరించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో దండేంపల్లి సంతోష్, లోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశా కార్యకర్తకు సత్కారం




భీమదేవరపల్లి, మార్చి 08(మేజర్ న్యూస్ సూర్య):అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కేంద్రం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గట్లనర్సింగాపూర్ గ్రామ ఆశా కార్యకర్త రాజమణి ఉత్తమ ఆశా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాజమణిని సత్కరించి జ్ఞాపకను అందించారు. అవార్డును అందుకున్న రాజమణిని వైద్యులు డా. రుబీనా, రెహమాన్, రాజశేఖర్ అభినందించారు.

## కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లను గుర్తించండి

### -మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్



వరంగల్ టౌన్, మార్చి 8, మేజర్ న్యూస్ సూర్య, కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం 25 సంవత్సరాలు కష్టపడిన వారిని గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వాలని బీసీ సంక్షేమ రాష్ట్ర శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శనివారం వారి నివాసంలో 14 వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ఏ ఐ సి సి పీసీసీ ఆదేశాల అనుసారంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని అన్నారు. గత 25 సంవత్సరాలుగా తాను చేసిన సేవ కార్యక్రమాలను అందించడం జరిగిందని అన్నారు కష్టపడ్డ కార్యకర్తగా గుర్తించి రాష్ట్రస్థాయి నామినేట్ పదవి ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సౌరం చిన్ని. సీనియర్ నాయకులు సౌరం ప్రభాకర్, సౌరం అభిలాష్, కోగిల సుధాకర్, యూత్ నాయకులు తోట రాకేష్ పాల్గొన్నారు

## వంగర ఆసుపత్రిలో 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' వేడుకలు



### వేడుకల్లో పాల్గొన్న డిఎంహెచ్ఓ డా. ఏ. అప్పయ్య

భీమదేవరపల్లి, మార్చి 08(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రి లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డి ఎం హెచ్ ఓ డా. ఏ. అప్పయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలను సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. డిఎంహెచ్ఓ అప్పయ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు, తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. అనంతరం స్టాఫ్ నర్స్, ఆశా కార్యకర్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రుబీనా, రెహమాన్, రాజశేఖర్, సిబ్బంది రవీందర్ రెడ్డి, అరుణ, వాణి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో మహిళ దినోత్సవం




### మహిళా కానిస్టేబుల్ లను సన్మానించిన ఎస్సై

నెల్లికుదురుమార్చి 8 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్ర రమేష్ బాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్స్ శిరీష, రమాదేవి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్త్రీ సమానత్వ సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గుంటుక యాకయ్య,రవీందర్,కిరణ్,పోలీస్ సిబ్బందిరఘువరన్ తదితరులుపాల్గొన్నారు.

## ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యం



భీమదేవరపల్లి, మార్చి 08(మేజర్ న్యూస్ సూర్య):ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శనివారం ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన దయ్యాల స్వప్న (24) శుక్రవారం మధ్యాహ్నం తల్లి ఆరోగ్యం బాగాలేదని చూడటానికి ఇంటి నుంచి వెళ్ళింది. సాయంత్రమైనా ఆమె ఎంతకు ఇంటికి తిరిగి రాలేదని స్వప్న తండ్రి ఓదేలు తెలుపగా, ఆందోళన చెందిన భర్త సతీష్, బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు దర్యాప్తు చేస్తున్నారు.